## అనుమతి లేని క్లినిక్‌లపై వైద్యశాఖ దాడులు..




# బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ శుక్రవారం, 17 జూలై-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8




## టీజీ-20 విజేతలతో సీఎం రేవంత్ భేటీ..

- తెలంగాణకు మంచి పేరు తేవాలని సూచన..

హైదరాబాద్, జూలై 16 : కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా రంగ అభివృద్ధిపై స్పష్టమైన కార్యాచరణతో ముందుకు సాగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ క్రీడాకారులంతా భారతదేశ ప్రతిష్ఠను పెంచే స్థాయి ఆటగాళ్లుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. MCRHRణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టీజీ-20 లీగ్ విజేత హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ జట్టు మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా గెలుపొందిన ఆటగాళ్లను ముఖ్యమంత్రి అభినందిస్తూ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం తెలంగాణకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు రేవంత్ సూచించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రానికి ప్రత్యేక క్రీడా విధానాన్ని (స్పోర్ట్స్ పాలసీ) రూపొందించామని పేర్కొన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి నగదు ప్రోత్సాహకాలు మాత్రమే కాకుండా ప్రభుత్వ ఉద్యోగాలూ కల్పిస్తున్నామని అన్నారు. వారిని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. క్రీడలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనపైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రేవంత్ తెలిపారు. గతంలో జాతీయ స్థాయి క్రీడలకు హైదరాబాద్ వేదికగా నిలిచిందని గుర్తు చేశారు. భవిష్యత్తులోనూ రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. ఇందులో భాగంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే గచ్చిబౌలి స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే స్పష్టమైన లక్ష్యం, ఏకాగ్రత అవసరమని ఈ సందర్భంగా మిగతా 3లో..

## కాంగ్రెస్ డిక్లరేషన్ల వైఫల్యాలను ఎండగడుదాం

- డిక్లరేషన్ పేరిట యువత, నిరుద్యోగులకు దగా
- నయవంచక కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరిద్దాం
- రేపు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో యువ సంగ్రామ సదస్సు
- సరూర్‌నగర్ సభపై హైదరాబాద్ బీఆర్ఎస్ నేతలతో
- సమీక్షించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, జూలై 16 : యూత్ డిక్లరేషన్ పేరిట యువత, నిరుద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం భారీ మోసం చేసిందని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన డిక్లరేషన్లలోని హామీల వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు బీఆర్ఎస్ వరుసగా సభలు నిర్వహిస్తున్నదని తెలిపారు. వరంగల్ రైతు సభ అనంతరం, ఈ నెల 18న సరూర్‌నగర్ స్టేడియంలో యువత, విద్యార్థులతో భారీ యువజన సదస్సు నిర్వహిం చనున్నట్టు కేటీఆర్ ప్రకటించారు. తద్వారా కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ వైఫల్యాలను ప్రజల ముందుంచనున్నట్టు పేర్కొన్నారు. గురువారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే మిగతా 3లో..

## నీట్-యూజీలో తెలంగాణ విద్యార్థుల సత్తా..




- 8 మందికి 690కిపైగా స్కోర్
- దేశవ్యాప్తంగా 11.21 లక్షల మంది విద్యార్థులు క్వాలిపై
- 705కుపైగా మార్కులు సాధించిన 17 మంది

న్యూఢిల్లీ, జూలై 16 : నీట్-యూజీ 2026 రీఎగ్జామ్‌లో తెలంగాణ విద్యార్థులు సత్తా చాటారు. 8 మంది తెలంగాణ విద్యార్థులు 690కి పైగా స్కోర్ సాధించారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్న నీట్ యూజీ 2026 పునఃపరీక్ష ఫలితాలను ఎన్‌టీఏ గురువారం రాత్రి ప్రకటించింది. తుది సమాధానాల కీని విడుదల చేసిన కొద్ది గంటల్లోనే ఫలితాల్ని విడుదల

## సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతులపై కేంద్రంతో సంప్రదింపులు



- సీతారామ ప్రాజెక్టు పెండింగ్ సమస్యలపై సుదీర్ఘ చర్చ
- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో మంత్రి తుమ్మల భేటీ

మిగతా 3లో..

## న్యూజిలాండ్‌లో భారీ భూకంపం..

- రిక్టర్ స్కేలుపై 5.9 తీవ్రత నమోదు




న్యూఢిల్లీ, జూలై 16 : న్యూజిలాండ్‌లో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలు పై దాని తీవ్రత 5.9 గా నమోదైంది. సౌత్ ఐలాండ్ లోని 'తే అనావ్ పట్టణానికి సమీపంలో భూకంపం సంభవించడంతో అధికారులు తొలుత సునామీ హెచ్చరికలు జారీచేశారు. అయితే ఆ తర్వాత పరిస్థితిని సమీక్షించి ఆ హెచ్చరికను కేవలం సునామీ సలహాగా సవరించారు. తే అనావ్ పట్టణానికి ఉత్తరంగా దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో ఈ భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రారంభంలో ఈ భూకంప తీవ్రతను 6.3 గా అంచనా వేసిన అధికారులు.. సౌత్ ఐలాండ్ పశ్చిమ తీర ప్రాంతాలైన మిల్‌ఫోర్డ్ సౌండ్ నుంచి పుయ్‌సెగర్ పాయింట్ వరకు సునామీ హెచ్చరికలు జారీచేశారు. అయితే ఖచ్చితమైన అంచనాల ఆధారంగా భూకంప తీవ్రతను 5.9గా నిర్ధారించి సునామీ హెచ్చరికను మిగతా 3లో..

## మద్యం ప్రియులకు షాక్..



- తెలంగాణలో మద్యం ధరలు పెరిగే అవకాశం!

మిగతా 3లో..

## అవినీతికి పాల్పడితే రెండో ఛాన్స్ ఉండదు

- తమిళనాడు సీఎం విజయ్



న్యూఢిల్లీ, జూలై 16 : తమిళనాడు ముఖ్యమంత్రి సీ జోసెఫ్ విజయ్ అవినీ తిపై తన మంత్రులకు, ప్రభుత్వ యంత్రాంగానికి గట్టి హెచ్చరిక చేశారు. తన ప్రభుత్వంలో అవినీతి, లంచా లు, అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారికి ఎలాం టి రెండో అవకాశం ఉండదని గురువారం ఓ ప్రకటనలో స్పష్టంచేశారు. ప్రజలకు పారదర్శక, జవాబు దారీతనంతో కూడిన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ అవినీతిపై జీరో టోలరెన్స్ విధానాన్ని మరోసారి ప్రకటించారు. ఇటీవల అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న తన పార్టీ చెంగల్పట్టు ఈస్ట్ జిల్లా సంయుక్త కార్యదర్శి వీరసామిని విజయ్ పార్టీ నుంచి బహిష్కరించడం సంచలనంగా మారింది. సోషల్ మీడి యాలో లంచం తీసుకుంటున్నట్లు ఆరోపణలు వచ్చిన వీడియో వైరల్ కావడంతో.. రాజకీయ విమర్శలు వెల్లు వెత్తాయి. దాంతో పార్టీ ప్రాథమిక మిగతా 3లో..

## అనుమతి తీసుకున్నా నిరుద్యోగులపై పోలీసుల జులుం..




హైదరాబాద్, జూలై 16 : 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ హామీలను నెరవేర్చకుండా తమ పట్ల చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై నిరుద్యోగులు భగ్గుమంటున్నారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కేవలం 5 వేల పోస్టులతో పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ విడుదల చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డెక్కి ధర్నాలు చేస్తూ ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే. తాజాగా మరోసారి దిల్‌సుఖ్‌నగర్‌లో నిరుద్యోగులు ఆందో ళన బాట పట్టారు. పోస్టులు పెంచి 20 వేల పోలీస్ ఉద్యోగాలతో కూడిన నోటిఫికేషన్ విడుదల చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరిన నిరుద్యోగులను పోలీసులు అరెస్ట్ చేసి వ్యాన్లలో ఎక్కించి పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. అనుమతి తీసుకొని శాంతి యుతంగా నిరసన తెలుపుతున్నా పోలీసులు తమను అరెస్ట్ చేస్తున్నారని నిరుద్యోగులు మండిపడుతున్నాయి.

## 'అక్రమ అరెస్టులతో పోరాటం ఆగదు'




హైదరాబాద్, జూలై 16 : అక్రమ అరెస్టులతో పోరాటం ఆపలేరని, సీతారామ ప్రాజెక్టుతో ఈ జిల్లా రైతులకు జరుగుతున్న అన్యాయంపై మంత్రులు సమాధానం చెప్పాలని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పిలుపు నేపథ్యంలో అశ్వాపురంలో సీతారామ ప్రాజెక్టును సందర్శించేందుకు వస్తున్న మంత్రులను రైతులకు జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ నేతలను పోలీసులు ఇళ్లకు వెళ్లి మరీ అదుపులోకి తీసుకోవడం దారుణమని నాయకులు ఆరోపించారు. రైతు సమస్యలపై ప్రశ్నించేందుకే నిర్బంధ చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. సీతారామ ప్రాజెక్టును ఇప్పటికే పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేకపోవడంతో ఈ జిల్లా రైతులు తమ భూములకు సాగునీటి కోసం ఎంతో ఎదురుచూస్తున్నారని...ఇదే సమయంలో ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేస్తూ పక్క జిల్లా రైతులకు సాగునీరు అందించేలా ముగ్గురు మంత్రులు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. సీతారామ ద్వారా అశ్వాపురం, బూర్గంపహాడ్ మండలాలతో పాటు ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించేంతవరకు రైతుల తరఫున। బీఆర్ఎస్ పోరాటం ఆగదని హెచ్చరించారు. మిగతా 3లో..

## రూ.60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ అధికారులు



మిగతా 3లో..

## కీలక బిల్లుల వేళ ఎంపీలకు కీలక మార్గదర్శకాలు..!!

మిగతా 3లో..

## సైబర్ నేరాలే భవిష్యత్తులో అతిపెద్ద సవాల్

- డీజీపీ సీవీ ఆనంద్



హైదరాబాద్, జూలై 16 : సైబర్ నేరాలే భవిష్యత్తులో అతిపెద్ద సవాల్ అని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు. వీటిని ఇప్పుడే నియం త్రించక పోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. సైబర్ మోసాలతో కుటుంబాలు జీవితకాల పొదుపు కోల్పోతున్నారని పేర్కొ న్నారు. గురువారం డీజీపీ కార్యాల యంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితీరుపై ఆయన సమగ్ర సమీక్ష నిర్వహించారు. AI ఆధారిత సైబర్ కాల్ సెంటర్ పని తీరుపై ప్రశంసలు కురిపించారు. సైబర్ ల్యాబ్, ఎస్ఓసి (SOC), డిజిటల్ ఫోరెన్సిక్, సోషల్ మీడియా యూనిట్లను ఆయన పరిశీలించారు. మిగతా 3లో..

# గోల్కొండ బోనాల ఉత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం



హైదరాబాద్, జూలై 16 :తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వైభవంగా నిర్వహించే ఆషాడ మాస బోనాల ఉత్సవాల నేపథ్యంలో గోల్కొండలోని శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయం ప్రతినిధులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని కలిసి బోనాల వేడుకలకు ఆహ్వానించారు.గురువారం నుంచి గోల్కొండ శ్రీ జగదాంబ మహం కాళి దేవాలయంలో ఆషాడ మాస బోనాల ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో), ప్రధాన పూజారులు, ధర్మకర్తల మండలి సభ్యులు జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బోనాల ఉత్సవాల విశిష్టత, ఆలయంలో చేపట్టిన ఏర్పాట్లు, భక్తుల కోసం కల్పించిన సౌకర్యాల గురించి ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్ర ప్రజల శాంతి, సౌభాగ్యం కోసం నిర్వహించే ఈ మహోత్సవాల్లో ముఖ్యమంత్రి పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని కోరారు.

# సింగరేణిలో మెడికల్ బోర్డు ఏర్పాటు..



## హెచ్‌ఎంఎస్--టీఆర్ఎస్ పోరాట ఫలితమే: కోడిపల్లి శ్రీలత

హైదరాబాద్(మణుగూరు) జూలై 16 : సింగరేణి కార్మికుల కోసం హెచ్‌ఎంఎస్--తెలంగాణ రక్షణ సేన (TRS) గాంధేయ మార్గంలో చేసిన పోరాటం ఫలితంగానే సింగరేణి యాజమాన్యం మెడికల్ బోర్డును ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందని హెచ్‌ఎంఎస్ మణుగూరు ఏరియా యూనియన్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ కోడిపల్లి శ్రీలత అన్నారు. ఆమె మాట్లాడుతూ, నెలల తరబడి మెడికల్ బోర్డు నిర్వహించకుండా సింగరేణి కార్మికులకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో హెచ్‌ఎంఎస్--టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, హెచ్‌ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, జనరల్ సెక్రటరీ కామ్రేడ్ రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన "బాయి బాట" కార్యక్రమంలో మెడికల్ బోర్డు ఏర్పాటు చేయకపోతే ఈ నెల 20 నుంచి నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని ప్రకటించామని తెలిపారు.ఆ పిలుపుకు అనుగుణంగా దీక్షకు సిద్ధమైన నేపథ్యంలో ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం స్పందించి ఈ నెల 17, 18 తేదీల్లో మెడికల్ బోర్డు నిర్వహించాలని నిర్ణయించడం హెచ్‌ఎంఎస్--టీఆర్ఎస్ పోరాట విజయమే కాకుండా సింగరేణి కార్మికుల విజయమని ఆమె పేర్కొన్నారు.వేలాది మంది కార్మికులు అనారోగ్య సమస్యలతో మెడికల్ అన్‌ఫిట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారని, కార్మికుల వారసత్వ ఉద్యోగాలు వారి హక్కు అని శ్రీలత స్పష్టం చేశారు. ప్రతి నెలా మెడికల్ బోర్డు నిర్వహించి, అర్హులైన ప్రతి కార్మికుడిని పరిశీలించి, బోర్డు సూచించిన వారికి వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రతి నెలా మెడికల్ బోర్డు నిర్వహించకపోతే కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం హెచ్‌ఎంఎస్--టీఆర్ఎస్ ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్మికుల హక్కుల కోసం హెచ్‌ఎంఎస్ ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తుందని ఆమె అన్నారు.

# అనుమతి తీసుకున్నా నిరుద్యోగులపై పోలీసుల జులుం..




హైదరాబాద్, జూలై 16 : 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామంటూ గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ హామీలను నెరవే ర్చకుండా తమ పట్ల చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై నిరుద్యోగులు భగ్గుమంటున్నారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి కేవలం 5 వేల పోస్టులతో పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ విడుదల చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డెక్కి ధర్నాలు చేస్తూ ఆందోళనలు చేపట్టిన విషయం తెలిసిందే.తాజాగా మరోసారి దిల్‌సుఖ్‌నగర్‌లో నిరుద్యోగులు ఆందో ళన బాట పట్టారు. పోస్టులు పెంచి 20 వేల పోలీస్ ఉద్యోగాలతో కూడిన నోటిఫికేషన్ విడుదల చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలుదేరిన నిరుద్యోగులను పోలీసులు అరెస్ట్ చేసి వ్యాన్లలో ఎక్కించి పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు. అనుమతి తీసుకొని శాంతియుతంగా నిరసన తెలుపుతున్నా పోలీసులు తమను అరెస్ట్ చేస్తున్నారని నిరుద్యోగులు మండిపడుతున్నాయి.

# కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే బల్కంపేట ఎల్లమ్మ ఆలయం అభివృద్ధి

- ఎమ్మెల్యే తలసాని



హైదరాబాద్, జూలై 16 : సనత్‌నగర్ నియోజకవర్గంలోని ప్రసిద్ధ బల్కంపేట ఎల్లమ్మ ఆలయం తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ హయాం లోనే ఎంతగానో అభివృద్ధి చెందిందని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం ఆయన బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ పండితులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ పండితులు ఆశీర్వచనం చేసి ప్రసాదాలు అందజేశారు. ఆలయ ఆవరణలో చేనేత సంఘం ఆధ్వర్యంలో 21 వ తేదీన కళ్యాణం సందర్భంగా అమ్మవారికి సమర్పించనున్న చీరను మగ్గంపై తయారు చేసే పనులను శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా చేనేత కళాకారులను అభినందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎవరు ఊహించని స్థాయిలో బల్కంపేట ఎల్లమ్మ ఆలయం, పరిసర ప్రాంతాల్లో ఎంతో అభివృద్ధి చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఆలయానికి వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. 2014 కు ముందు అమ్మవారి కళ్యాణాన్ని ఆలయం లోపల నిర్వహించేవారని, 15 నుంచి 20 వేల మంది భక్తులు వచ్చేవారని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆలయ ట్రస్టీ సాయిబాబా గౌడ్, సనత్ నగర్, అమీర్ పేట డివిజన్ ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, రాజేష్ ముదిరాజ్, రమేష్ గౌడ్, కూతురు నర్సింహ, కట్టా బలరాం, వనం శ్రీనివాస్, సుమిత్ సింగ్, గోపీలాల్ చౌహన్, అఖిల భారత చేనేత కళావైభవం సభ్యులు జయరాజ్, భద్రయ్య, రాజేష్, లక్ష్మయ్య, బాలకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# యాక్షన్ ప్లాన్ ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి

- క్షేత్రస్థాయిలో పరిశీలించి.. పనుల్లో వేగం పెంచాలి
- మొక్కలు నాటేందుకు సర్వం సిద్ధం చేయాలిలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్



హైదరాబాద్, జూలై 16 : యాక్షన్ ప్లాన్ ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని, నిర్మాణాల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాల పురోగతి, వన మహోత్సవంపై గృహనిర్మాణ శాఖ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతో పాటు అన్ని మండలాల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఇప్పటివరకు మంజూరు చేసిన గృహాలు, వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న వివరాలతో పాటు, పూర్తయిన ఇండ్ల వివరాలను గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపీడీఓ లు కలెక్టర్ కు తెలిపారు. ఇండ్లు లేని పేదల కలలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేస్తుందని తెలిపారు. గుడిసెలు, రేకుల షెడ్లలో నివసిస్తున్న వారికి పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని అన్నారు. దశల వారీగా ప్రగతిలో ఉన్న ఇండ్లను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు, ఏఈ లు ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించి, లబ్ధిదారులు ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు.రోజూ వారీగా ఇండ్లను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని సూచించారు.నిర్మాణాల మంజూరు ప్రక్రియలో అధికారులు అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు.నిజమైన అర్హులకే ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని ఆదేశించారు. రెండవ దశ నిర్మాణాల మంజూరుపై ఆరా తీసిన కలెక్టర్, నిర్మాణానికి ఆసక్తి ఉన్న అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయాలని అన్నారు.మొక్కలు నాటేందుకు సర్వం సిద్ధం చేయాలివన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా లక్ష్యం మేరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటేందుకు సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మొక్కలు నాటేందుకు సరిపడా సిద్ధంగా ఉంచాలని, గుంతలు తీసి పెట్టాలని సూచించారు.టెలీ కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీపీఓ జయశీల తదితరులు పాల్గొన్నారు.

# మద్యం ప్రియులకు షాక్..

- తెలంగాణలో మద్యం ధరలు పెరిగే అవకాశం!



హైదరాబాద్, జూలై 16 : తెలంగాణలో మద్యం ప్రియులకు చేదువార్త. రాష్ట్రవ్యాప్తంగా మద్యం ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తు న్నాయి. మద్యం ధరల సవరణపై నిర్ణయం తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధరల నిర్ణయ కమిటీ జూలై 17న సమావేశం కానుంది.మద్యం తయారీ సంస్థలు ఉత్పత్తి వ్యయం, పన్నులు, రవాణా ఖర్చులు గణనీయంగా పెరిగాయని పేర్కొంటూ ధరలను సవరించాలని ప్రభుత్వాన్ని పలుమార్లు కోరాయి. ఈ నేపథ్యంలో కమిటీ సమావేశంలో ధరల పెంపుతో పాటు కొత్త ధరల అమలు, బాటిళ్ల పరిమాణాలపై కూడా చర్చించనున్నట్లు సమాచారం.ప్రస్తుతం అమల్లో ఉన్న ధరలతో వ్యాపారం కొనసాగించడం కష్టంగా మారిందని డిస్టిలరీల యాజమాన్యాలు కమిటీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. మరోవైపు వినియోగ దారులపై ఒక్కసారిగా భారం పడకుండా ధరలను దశలవారీగా సవరించే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీ లిస్తున్నట్లు సమాచారం. కొన్ని నివేదికల ప్రకారం మద్యం ధరలను 10 నుంచి 20 శాతం వరకు పెంచే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ, దీనిపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.అదే సమయంలో మార్కెట్‌లో 150 మిల్లీలీటర్ల కొత్త బాటిళ్లను ప్రవేశపె ట్టాలన్న తయారీ సంస్థల ప్రతిపాదనపై కూడా కమిటీ చర్చి ంచే అవకాశంఉంది. వినియోగదారులకు మరిన్ని ఎంపికలు అందుబాటులోకి తీసుకురా వడమే దీని ఉద్దేశమని సమాచారం. కమిటీ సిఫా ర్సుల ఆధా రంగా ప్రభుత్వం తుది నిర్ణయం తీసు కోనుంది. ప్రభుత్వ ఆదాయం, తయారీ సంస్థల సమస్యలు, వినియోగదా రులపై భారం వంటి అన్ని అంశా లను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. ప్రస్తుతం మద్యం ధరల పెంపుపై అధికారిక ప్రకటన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

# అడ్డా కూలీ దారుణ హత్య



హైదరాబాద్, జూలై 16 : కొంపల్లి ఫ్లై ఓవర్ (నిర్మాణం లో ఉన్న బ్రిడ్జి) కింద నర్సింహులు అనే వ్యక్తి దారుణ హత్య కు గుర య్యాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘ టనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నా రు. ప్రాథ మిక దర్యాప్తులో అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో మద్యం మత్తులో అడ్డా కూలీల మధ్య జరిగిన గొడవ హత్యకు దారితీసింది. హత్యకు గురైన వ్యక్తి అడ్డా మీది కూలీ నర్సింహులుగా గుర్తించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అనుమతి లేని క్లినిక్‌లపై వైద్యశాఖ దాడులు..

- నాలుగు దవాఖానాలు సీజ్
- అనుమతిలేని క్లినిక్‌లపై జిల్లా వైద్యశాఖ కొరడా ఝులిపించింది.



నిజామాబాద్, జూలై 16 : అనుమతిలేని క్లినిక్‌లపై జిల్లా వైద్యశాఖ కొరడా ఝులిపించింది. జిల్లా కేంద్రంలో అనుమతి లేకుండా నలుగురు పీఎంపీలు నిర్వహిస్తున్న క్లినిక్‌లను సీజ్ చేసింది.నగరంలోని నాలుగో టౌన్ పరిధిలో డీఎంహెచ్‌వో రాజశ్రీ ఆదేశానుసారం వైద్యురాలు సుప్రియ ఆధ్వర్యంలో వైద్యశాఖాధికారులు పలు క్లినిక్‌లపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ స్టేట్ మెడికల్ కౌన్సిల్ (State Medical Council) ఆధ్వర్యంలో గతంలో జిల్లాలో పీఎంపీ,ఆర్‌ఎంపీలు నిర్వహిస్తున్న క్లినిక్‌లను తనిఖీ చేశారన్నారు. అర్హతకు మించి వైద్యం చేయడం.. యాంటీబయాటిక్స్ ఇష్టానుసారంగా ఇవ్వడాన్ని పరిశీలించిన కౌన్సిల్ సభ్యులు సంబంధిత క్లినిక్‌లు నిర్వహిస్తున్న వారికి నోటీసులు సైతం ఇచ్చారు.అనంతరం వారిపై ఎఫ్‌ఐఆర్‌లు కూడా నమోదయ్యాయి. ఈ సందర్భంగా మెడికల్ కౌన్సిల్ నుంచి జిల్లా వైద్య శాఖకు వచ్చిన ఆదేశానుసారం గురువారం 4 క్లినిక్‌లను అధికారులు సీజ్ చేశారు. నాలుగో టౌన్ ఎస్‌ఐ కరీం ఆధ్వర్యంలో సిబ్బంది ఆయా క్లినిక్‌లకు చేరుకొని సీజ్ చేస్తున్నట్లుగా నోటీసులు అంటించారు, ఈ కార్యక్రమంలో వైద్యశాఖ అధికారులు,రామకృష్ణ,వేణుగోపాల్ పాల్గొన్నారు.

# చేతబడి ఆరోపణలు.. అఘోరితో పాటు 7 మంది అరెస్ట్

## కర్ణాటకలో చేతబడి ఆరోపణలు.. అఘోరితో పాటు 7 మంది అరెస్ట్



హైదరాబాద్, జూలై 16 కర్ణాటక రాష్ట్రంలోని కోలారు జిల్లా కేజీఎఫ్ తాలూకా సరిహద్దు ప్రాంతమైన కంగాండ్లహళ్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఐవారహళ్లి గ్రామంలో ఉన్న బేతాళ మహాశక్తి పీఠ దేవాలయంలో చేతబడి, క్షుద్రపూజలు జరుగుతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో జిల్లా ఎస్పీ శివాంశు రాజ్‌పుత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. దేవాలయంలోని అమ్మవారి, భేతాళ విగ్రహాలను పరిశీలించిన అనంతరం ఎస్పీ మాట్లాడుతూ, ఆలయంలో చేతబడి జరుగుతోందంటూ తమకు ఫిర్యాదులు అందాయని తెలిపారు. విచారణలో భాగంగా క్షుద్రపూజలకు పాల్పడుతున్న వారిని అదుపులోకి తీసుకుని, కర్ణాటక మూఢనమ్మకాల ప్రతిబంధక చట్టం కింద అరెస్టు చేసినట్లు వెల్లడించారు. మహిళలను అక్రమంగా నిర్బంధించడం, వేధింపులకు గురిచేయడం వంటి ఘటనలు ఎక్కడైనా జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. గ్రామం లో ఇలాంటి క్షుద్రపూజలు, చేతబడులను పూర్తిగా అడ్డుకుంటామని స్థానికులకు హామీ ఇచ్చారు.ఈ కేసులో చేతబడి నిర్వహిస్తున్నట్లు అనుమానిస్తున్న అఘోరి చంద్రనాథ్‌తోపాటు మొత్తం ఏడుగురిని అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో డీఎస్పీ లక్ష్మయ్య, బేతమంగల సీఐ జగదీష్, ఎస్‌ఐ సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.60 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఇరిగేషన్ అధికారులు

హైదరాబాద్, జూలై 16 : రాష్ట్రంలో మరో ఇద్దరు ప్రభుత్వ అధికారులు ఏసీబీ వలకు చిక్కారు. ఆదిలాబాద్‌లో నీటిపారుదల శాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాథోడ్ విట్టల్ , అసిస్టెంట్ ఇంజనీర్ ప్రకాష్ల ను ఏసీబీ ఆదిలాబాద్ రేంజ్ ట్రాప్ బృందం గురువారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుంది. సుమారు రూ.60 వేలు ఫిర్యాదుదారుడి నుంచి లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. అదేవిధంగా హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్‌లో ఉన్న ఈఈ నివాసంలో సోదాలు నిర్వహిస్తోంది.

**(మొదటిపేజీ తరువాయి)**

# నీట్-యూజీలో తెలంగాణ విద్యార్థుల సత్తా..

చేసింది. విద్యార్థులు తమ ఫలితాలను అవవ్.్ఖు.అఋఎ.ఙఅ వెబ్‌సైట్ ద్వారా పొందవచ్చు.ఎగ్జామినేషన్‌కు దాదాపు 20 లక్షల మంది విద్యార్థులు హాజరుకాగా, 11.21 లక్షల మంది అడ్మిషన్లకు అర్హత సాధించినట్టు ఎన్‌టీఏ తెలిపింది. దీంట్లో 58శాతంపైగా మహిళా అభ్యర్థులు ఉన్నారని తెలిపింది. మొత్తం 720 మార్కులకుగాను 705కుపైగా మార్కులు సాధించి 17 మంది టాపర్లుగా నిలిచారు. ఈ జాబితాలో తెలంగాణ, పంజాబ్, హర్యానా, రాజస్థాన్, యూపీ, మహారాష్ట్ర, బీహార్, తమిళనాడు విద్యార్థులు ఉన్నారు. పంజాబ్‌కు చెందిన ఆర్యన్ గుప్తా, హర్యానాకు చెందిన పన్షుల్ బన్సల్ ఇద్దరూ 715 మార్కులతో జాతీయ స్థాయిలో టాప్‌లో నిలిచారు.

# కాంగ్రెస్ డిక్లరేషన్ల వైఫల్యాలను ఎండగడుదాం

దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నివాసంలో బీఆర్ఎస్ హైదరాబాద్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతల విస్తృత స్థాయి సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. యువ సంగ్రామ సభకు కాంగ్రెస్ పార్టీ అడ్డంకులు సృష్టించే అవకాశం ఉన్నదని, అలాంటి ప్రయత్నాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కేటీఆర్ సూచించారు. హైదరాబాద్‌తోపాటు పరిసర అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కూడా భారీ సంఖ్యలో యువత స్వచ్ఛందంగా సభకు తరలివస్తారని పార్టీ సీనియర్ నాయకులు కేటీఆర్‌కు వివరించారు. సభ ఏర్పాట్లు, నిర్వహణ, విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

### కాంగ్రెస్‌ది ప్రజాకంటక పాలన

కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ప్రజల నమ్మకాన్ని కోల్పోయిందని, కేవలం సగం పదవీకాలం పూర్తికాకముందే తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపోతుందని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న మాటలు, అనుసరిస్తున్న విధానాలు, సాగిస్తున్న పాలన ప్రజాకంటకంగా మారాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేయకుండా అన్ని వర్గాలను మోసం చేసిందని, అందుకే సమాజంలోని ప్రతి వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని చెప్పారు. సీఎం చేయించిన సర్వేలోనే కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్రమైన ప్రజావ్యతిరేకత వ్యక్తమైందని పేరొన్నారు. ప్రభుత్వకాలం ముగిసిపోతుందనే విషయం స్పష్టమవుతున్న నేపథ్యంలోనే సీఎం అడ్డగోలుగా మాట్లాడుతూ తన అకసును వెళ్లగకుతున్నారని చెప్పారు. ఒకవైపు వ్యవసాయరంగం తీవ్ర సంక్షోభంలో, కరువు అంచున ఉంటే.. సీఎం వ్యాఖ్యలు ప్రజలందరిలో తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించాయని పేరొన్నారు. చివరికి రైతులు కూడా 'మా రక్తాన్ని తీసుకోండి.. కానీ మా పొలాలకు నీళ్లివ్వండి' అని డిమాండ్ చేసే పరిస్థితిని ప్రభుత్వం తీసుకొచ్చిందని కేటీఆర్ విమర్శించారు.

# సైబర్ నేరాలే భవిష్యత్తులో అతిపెద్ద సవాల్

2025లో సైబర్ మోసాల వల్ల రూ.1,524 కోట్ల ఆర్థిక నష్టం జరిగిందని వివరించారు. అయితే 2024తో పోలిస్తే నష్టాల్లో 20% తగ్గుదల నమోదు అయిందని చెప్పారు. దేశవ్యాప్తంగా నమోదైన సైబర్ ఎఫ్‌ఐఆర్‌లలో 44 శాతం తెలం గాణలోనే నమోదు అయిందని చెప్పారు. రూ.255 కోట్ల నుంచి రూ.279 కోట్లకు బాధితుల నిధుల రక్షణ పెరిగిందని అన్నారు. ప్రతి నాలుగు ప్రధాన నేరాల ఎఫ్‌ఐఆర్‌లలో ఒకటి సైబర్ నేరానిదే అని స్పష్టం చేశారు. AI, డేటా అనలిటిక్స్‌తో సైబర్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆయన ఆదేశించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930కు కాల్ చేయాలని బాధితులకు సూచించారు. ఓటీపీలు, పాస్‌వర్డ్లు, బ్యాంకు వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని ప్రజలకు డీజీపీ సి.వి.ఆనంద్ హెచ్చరించారు. సేఫ్ సిటీతో హైదరాబాద్‌కు మరింత భద్రత ఉంటుందని డీజీపీ సి.వి.ఆనంద్ తెలిపారు. సేఫ్ సిటీ ప్రాజెక్ట్‌పై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. మహిళల భద్రతతోపాటు రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పోలీస్ – జీహెచ్ఎంసీతోపాటు వివిధ శాఖలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సీసీ టీవీ నిఘా వ్యవస్థను మరింత విస్తరించాలని సూచించారు. మొదటి దశలో 2,306 సీసీ టీవీలు... రెండో దశలో మరో 862 కెమెరాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో మరో 12 మొబైల్ షీ టాయిలెట్ల ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. షీ టీమ్స్, భరోసా సెంటర్లను మరింత బలోపేతం చేయాలని సూచించారు. 404 ట్రాఫిక్ సిగ్నల్స్ పూర్తి స్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. 77 ప్రాంతాల్లో పాదచారుల సిగ్నల్స్‌పై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలన్నారు. ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక నిర్వహణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. సైబర్ నేరాలు, డ్రగ్స్, ట్రాఫిక్ భద్రతపై ఆడియో ప్రచార వాహనాలతో ప్రజల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. సాంకేతిక ఆధారిత పోలీసింగ్‌తో హైదరాబాద్‌ను మరింత సురక్షిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని డీజీపీ సీవీ ఆనంద్ వెల్లడించారు.

# అవినీతికి పాల్పడితే రెండో ఛాన్స్ ఉండదు

సభ్యత్వంతోపాటు అన్ని పదవుల నుంచి ఆయనను తొలగించారు. అనం తరం పోలీసులు కూడా ఆయనను అరెస్ట్ చేశారు. అయి తే వీరసామి మాత్రం ఇదంతా ప్రతిపక్షాల కుట్ర అని ఆరోపిస్తున్నాడు. ఈ వ్యవహారంపై ప్రస్తుతం పోలీస్ విచారణ జరుగుతోంది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచే పారదర్శక పాలనకు ప్రాధాన్యం ఇస్తున్న విజయ్.. అవినీతిపై రాజీపడబోమనే సంకేతాన్ని వరుస చర్యల ద్వారా ఇస్తున్నారు. ప్రజల సహకారంతోనే అవినీతిని పూర్తిగా నిర్మూలించగలమని ఆయన పదేపదే చెబుతున్నారు. ఈ క్రమంలో మొన్న కరూర్‌లో ఇటీవల నిర్వహించిన ప్రజాసభలో మాట్లాడుతూ.. తన ప్రభుత్వంలో అవినీతి, లంచాలు, అధికార దుర్వినియోగానికి ఏమాత్రం తావుండబోదని తేల్చిచెప్పారు. 'ఎవరైనా లంచం అడిగితే 'ఇవ్వను' అని చెప్పండి. మీ వెంటే నేను ఉంటాను. అయినా ఒత్తిడి చేస్తే ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్న విజయ్ మా వెన్నంటి ఉన్నారని ధైర్యంగా చెప్పండి' అంటూ ప్రజలకు భరోసా ఇచ్చారు. అవినీతి, లంచాలు, అధికార దుర్వినియోగానికి పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన స్పష్టంచేశారు. ఇక అవినీతి నిర్మూలన కోసం విజయ్ ప్రభుత్వం ఇప్పటికే పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# న్యూజిలాండ్‌లో భారీ భూకంపం..

తగ్గించారు. ప్రస్తుతానికి సునామీ ముప్పు లేనప్పటికీ, న్యూజిలాండ్ జాతీయ అత్యవసర నిర్వహణ సంస్థ తీరప్రాంత ప్రజలను అప్రమత్తం చేసింది. తీర ప్రాంతాల్లో బలమైన, అసాధారణమైన అలల కదలికలు, అంచనా వేయలేని నీటి ఉప్పెనలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నది. ప్రజలు, పర్యాటకులు సముద్రంలోకి వెళ్లవద్దని, బీచ్‌లకు దూరంగా ఉండాలని సూచించింది.

# 'అక్రమ అరెస్టులతో పోరాటం ఆగదు'



సీతారామను పూర్తిచేసి ఆయకట్టు రైతాంగానికి సాగునీరు ఇచ్చాకే ఇక్కడి నీటిని మరో జిల్లాకు తరలించాలని లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ముందస్తు అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీను, యూత్ నాయకులు గోనెల నాని, చల్లకోటి పూర్ణ, సోము లక్ష్మిచైతన్యరెడ్డి, మండల నాయకులు దారం కృష్ణారెడ్డి, బెజ్జంకి కనకాచారి, కర్రి నాగేశ్వరరావు, గుల్ మహ్మద్, బానోతు శ్రీను, పంగి సురేష్, మోహన్, ఈశ్వర్, పాటి అశోక్, భూక్యా కృష్ణ, సతీష్, కుర్సం వెంకన్న ఉన్నారు.

# టీజీ-20 విజేతలతో సీఎం రేవంత్ భేటీ..

క్రీడాకారులకు రేవంత్ రెడ్డి సూచించారు. ఎంచుకున్న రంగంపై గౌరవం, ఆసక్తి ఉంటేనే ఉన్నత స్థాయికి చేరుకోగలమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకు టీజీ-20 మంచి వేదికగా నిలుస్తోందని సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. ఈ పోటీల్లో విజయం సాధించిన క్రీడాకారులందరికీ ఆయన మరోసారి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో రాణించి తెలంగాణతో పాటు దేశానికి కీర్తి తీసుకురావాలని సీఎం రేవంత్ ఆకాంక్షించారు.

# సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతులపై కేంద్రంతో నిరంతర సంప్రదింపులు

- సీతారామ ప్రాజెక్టు పెండింగ్ సమస్యలపై సుదీర్ఘ చర్చ
- మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో మంత్రి తుమ్మల భేటీ



**హైదరాబాద్, జూలై 16:** రాష్ట్రానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులు (ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్) వీలైనంత త్వరగా లభించేలా కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం సచివాలయంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సీతారామ ఎత్తిపోతల పథకంతోపాటు సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ సమస్యలపై ఇరువురు మంత్రులు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఎంవోఈఎఫ్అండ్‌సీసీ) అనుసరిస్తున్న ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్‌వోపీ)కు సంబంధించిన అంశం సుప్రీంకోర్టు పరిధిలో పెండింగ్‌లో ఉండటంతో మార్చి 2023 నుంచి ప్రాజెక్టు పనులు నిలిచిపోయిన సంగతిని గుర్తుచేశారు. ఈ న్యాయపరమైన చిక్కులు వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా, పర్యావరణ అనుమతులు మంజూరయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని స్థాయిల్లోనూ కృషి చేస్తోందని వివరించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో సమన్వయంతో పనిచేస్తూ, కేంద్ర మంత్రులు, శాఖలు, అధికారుల వద్ద అన్ని విధాలుగా ప్రయత్నాలు కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. అనుమతులు లభించిన వెంటనే పనులు పునఃప్రారంభమై, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైతాంగానికి సాగు నీటి ప్రయోజనాలు త్వరితగతిన అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు జిల్లాల్లోని వేలాది ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పూర్తయితే స్థానిక రైతాంగానికి పెద్దఎత్తున ప్రయోజనం చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

### దోమలవాగుపై నిల్వ సామర్థ్యం పెంపు ప్రతిపాదన

సీతారామ ఎత్తిపోతల పథకంలో పంప్‌హౌస్-1, పంప్ హౌస్-2 మధ్య దోమలవాగుపై ప్రస్తుతం ఉన్న 0.20 టీఎంసీల నిల్వ సామర్థ్యాన్ని 0.50 టీఎంసీలకు పెంచే ప్రతిపాదనపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డితో చర్చించినట్లు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. నిల్వ సామర్థ్యం పెరిగితే ఎత్తిపోతల పథకం మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని, రెండు పంప్‌హౌస్‌ల మధ్య నీటి లభ్యత స్థిరంగా ఉంటుందని మంత్రి వివరించారు. ఈ ప్రతిపాదనకు నీటిపారుదల శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారని, కార్యరూపంలోకి తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని వెల్లడించారు.

### ఎస్కేప్ రెగ్యులేటర్ల ఏర్పాటుపై చర్చ

సీతారామ ప్రధాన కాలువపై పంప్‌హౌస్-1, 2, 3 మధ్య అవసరమైన చోట్ల ఎస్కేప్ రెగ్యులేటర్ల ఏర్పాటు అంశంపైనా విస్తృతంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు. వర్షాకాలంలో అధిక వరద ప్రవాహం ఏర్పడినప్పుడు కాలువకు నష్టం వాటిల్ల కుండా ఉండేందుకు, నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు ఈ రెగ్యులేటర్లు ఎంతో దోహదపడతాయని మంత్రి వివరించారు. కాలువ నిర్వహణను మరింత సమర్థవంతంగా చేయడం, అధిక ప్రవాహాన్ని నియంత్రించడం లక్ష్యంగా అవసరమైన సాంకేతిక పరిశీలనలు చేపట్టాలని అధికారులను ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆదేశించినట్లు వివరించారు.

### యాతలకుంట సొరంగం పనులు 2026 ఆగస్టు నాటికి పూర్తి

సత్తుపల్లి ట్రంక్ కాలువలోని యాతలకుంట సొరంగం తవ్వకం పూర్తయిందని, ప్రస్తుతం లైనింగ్ పనులు వేగంగా సాగుతున్నాయని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. 2026 ఆగస్టు నాటికి లైనింగ్ పూర్తి చేసి నీటి విడుదలకు సిద్ధం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సొరంగం పూర్తయితే సత్తుపల్లి ప్రాంత రైతాంగానికి సాగునీటి లభ్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. సొరంగం నిర్మాణ బిల్లుల చెల్లింపులను త్వరగా విడుదల చేస్తామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. బిల్లుల చెల్లింపులు సకాలంలో జరిగితే నిర్మాణ సంస్థలు మరింత వేగంగా పనులు కొనసాగించే వీలుంటుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

### భూసేకరణ పరిహారం, పైప్ ఇరిగేషన్‌పై సూచనలు

సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పరిహార చెల్లింపులను తక్షణమే విడుదల చేయాలని మంత్రి కోరగా, అవసరమైన చర్యలు తీసుకుంటామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. భూసేకరణ పరిహారం అందితే బాధిత రైతులకు ఊరట లభించడంతోపాటు ప్రాజెక్టు పనులు కూడా ఎలాంటి అవాంతరాలు లేకుండా ముందుకు సాగుతాయని మంత్రి పేర్కొన్నారు. అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల్లో అత్యధిక భూములు ఆయిల్‌పామ్ సాగులో ఉన్నందున, సంప్రదాయ డిస్ట్రిబ్యూటరీ కాలువలకు బదులు పైపుల ద్వారా సాగునీటి పంపిణీ (పైప్డ్ ఇరిగేషన్ నెట్‌వర్క్) సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. ఆయిల్‌పామ్ తోటలకు నిరంతరం, నియంత్రిత పద్ధతిలో నీరు అందించేందుకు పైప్డ్ ఇరిగేషన్ విధానం మరింత అనుకూలంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిపై సమగ్ర ప్రతిపాదనలు అత్యవసరంగా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

### జూలూరుపాడు సొరంగం పునఃప్రారంభానికి చర్యలు

సీతారామ ప్రధాన కాలువపై జూలూరుపాడు సొరంగం నిర్మాణం వివిధ కారణాలతో నిలిచిపోయిన విషయాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ పనులను ప్రాధాన్యతతో పునః ప్రారంభించి, పాలేరు జలాశయానికి వీలైనంత త్వరగా నీటిని అందించేలా చర్యలు చేపట్టాలని కోరగా, నిర్ణీత గడువులో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించినట్లు మంత్రి వెల్లడించారు. పాలేరు జలాశయానికి నీరు చేరితే ఖమ్మం జిల్లాలోని పలు మండలాల్లో సాగు, తాగునీటి అవసరాలు తీరతాయని మంత్రి పేర్కొన్నారు. మొత్తంమీద, సీతారామ, సీతమ్మసాగర్ ప్రాజెక్టుల్లో పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలను సమన్వయంతో పరిష్కరించుకుని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల రైతాంగానికి సాగునీటి ప్రయోజనాలు త్వరితగతిన అందించే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఇరువురు మంత్రులు ఈ సమావేశంలో పునరుద్ఘాటించారు.

# నేడు రాష్ట్ర క్యాబినెట్ భేటీ



**హైదరాబాద్, జూలై 16:** రాష్ట్ర క్యాబినెట్ సమావేశం శుక్రవారం నిర్వహించనున్నారు. క్యాబినెట్ భేటీకి సంబంధించిన ఎజెండా ఏంటనేది బహిర్గతం చేయలేదు. కనీసం మంత్రులకు కూడా ఎజెండా ఏంటనే విషయం తెలియదని సమాచారం. పలు ప్రాజెక్టులకు సంబంధించి క్యాబినెట్‌లో చర్చించే అవకాశం ఉన్నట్లుగా తెలిసింది. ఎల్‌నినో ప్రభావంతో సాగు, తాగు నీళ్లకు ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదమున్నది. ఈ పరిస్థితుల నుంచి గట్టేక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై క్యాబినెట్‌లో చర్చించే అవకాశమున్నది. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపైనా క్యాబినెట్‌లో చర్చించి అవకాశమున్నది.

# కొమురవెల్లి భూములపై కమిషనర్ ఆరా!



- భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణ

**హైదరాబాద్, జూలై 16:** కొమురవెల్లి మల్లికార్జునస్వామి భూములకు ఎసరు అనే కథనం 'నమస్తే తెలంగాణ' దినపత్రిక మెయిన్ ఎడిషన్‌లో గురువారం ప్రచురితకాగా దేవాదాయ, ధర్మాదాయశాఖ రాష్ట్ర కమిషనర్ కార్యాలయం స్పందించింది. కొమురవెల్లి మల్లన్న ఆలయానికి అప్పటి సీఎం కేసీఆర్ ఎన్ని ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించారు, వాటికి సంబంధించిన డ్యాకుమెంట్స్, ఆధీనంలో ఉన్న భూమి, ప్రస్తుతం చదును చేసి భూమి ఎన్ని ఎకరాలు ఉంది అనే అంశాల పై కమిషనర్ కార్యాలయం ఆరా తీసినట్టు తెలిసింది.

మల్లన్న ఆలయ భూములకు సంబంధించిన రికార్డులు తదితర వాటిని దేవాదాయశాఖ కార్యాలయానికి ఆలయ ఇన్‌చార్జి ఈవో సుధాకర్‌రెడ్డి తీసుకెళ్లి ఉన్నతాధికారులకు వివరాలు అందజేసినట్టు సమాచారం.

# రైతులకు కరెంట్ ఇవ్వకపోగా భూములపై ట్యాక్స్ వేస్తారా..

## రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు ఫైర్



**హైదరాబాద్, జూలై 16 :** రిటైర్డ్ ఇంజినీర్లు, తెలంగాణ సాగునీటి పారుదల శాఖ మేడిగడ్డ గేట్లు మూయ కుండా కన్నెపల్లి గేట్లు ఎత్తొచ్చని చెప్తే.. ఆ నీళ్లు ఎత్తొచ్చని చెప్పిన ఇంజినీర్లను జైళ్లలో పెడతమని, బెల్ట్‌తో కొడ్తమని రాజకీయాలు చేస్తున్నది మీరని సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఫైర్ అయ్యారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలు చేయడం మీరు మానండి.. విద్యుత్ ఉత్పత్తి పెంచండి.. రైతులకు నాణ్యమైన కరెంట్ ఇవ్వండని ప్రభుత్వానికి హరీశ్ రావు సూచించారు.. రైతులకు కరెంట్ ఇవ్వకపోగా ఇప్పుడు భూములపై ట్యాక్స్ చేస్తారట. కమీషన్ల కోసం గ్రీన్ ఎనర్జీ పాలసీని నిలిపేశారు. నాణ్యమైన బొగ్గును వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలన్నారు. దేవాదులకు నీళ్లు అందడానికి కారణం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో కోతలు-వాతలు తప్ప ఏమీ లేవన్నారు. రైతులకు కరెంట్ ఇవ్వకపోగా ఇప్పుడు భూములపై ట్యాక్స్ వేస్తారట. రైతులకు నీళ్లు ఇవ్వమంటే రక్తం పారిస్తామంటున్నారు. రెండు పంటలకు బోనస్ ఎగ్గొట్టారు. విద్యుత్ కోసం రైతులు ధర్నాలు చేస్తున్నారు. విద్యుత్ సామర్థ్యం ఉన్నా ఉత్పత్తి చేయలేకపోతున్నారు. 7,180 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ఉంటే 3100 మెగావాట్లు మాత్రమే ఉత్పత్తి చేస్తున్నారు. రిజర్వాయర్లలో నీటి నిల్వ సామర్థ్యం 33 శాతం మాత్రమే. ఎల్‌నినో వస్తుందని తెలిసినా ముందస్తు ప్రణాళిక లేదు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పారిశ్రామికవేత్తలు, ప్రజలపై భారం పడుతోందన్నారు.

# అద్దె బకాయిలు అడిగితే అరెస్టులు!



**హైదరాబాద్, జూలై 16:** తెలంగాణ హైర్ వెహికిల్స్ అసోసియేషన్ చేపట్టిన సమ్మె రెండోరోజూ గురువారం తీవ్రరూపం దాల్చింది. తమ బాధలు చెప్పుకొనేందుకు సచివాలయంలోని మీడియా పాయిం ట్ వద్దకు బయలుదేరిన అద్దె వాహనదారులను పోలీసులు అడ్డుకున్నారు. దాదాపు 50 మందిని అరెస్టు చేసి అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మిగిలిన ఆందోళనకారులు సైతం స్టేషన్‌కు చేరుకుని తమవారికి మద్దతుగా నినాదాలు చేయగా, సొంత పూచీకత్తుపై వారిని వదిలేశారు. 18 నెలలుగా అద్దె బకాయిలు రూ.170 కోట్లకు చేరాయని, అవి చెల్లించాలని అడిగితే సర్కార్ అరెస్టు చేయిస్తున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## మిషన్ 360: పార్లమెంట్‌లో మోదీ సర్కారు బిగ్ ప్లాన్.. ఆ ఆరుగురు ఎంపీలు ఎవరు?

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20న ప్రారంభం కానున్నాయి. లోక్‌సభ సీట్లను పెంచేందుకు ఉద్దేశించిన మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులను మోదీ ప్రభుత్వం మరోసారి ప్రవేశపెట్టవచ్చని భావిస్తున్నారు. ఈ బిల్లుల ఆమోదానికి మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం. ఏప్రిల్‌లో జరిగిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో తగినంత సంఖ్యాబలం లేకపోవడంతో ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదింపజేయడంలో విఫలమైన సంగతి తెలిసిందే. కానీ 3 నెలల తర్వాత ప్రభుత్వం దానిని ఆమోదింపజేయడానికి మళ్లీ ప్రయత్నిస్తోంది. మోదీ సర్కారు పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీ అయిన మిషన్ 360న సాధించేందుకు తన ప్రయత్నాలను ప్రారంభించింది. మూడింట రెండు వంతుల మద్దతును కూడగట్టేందుకు బీజేపీ తన ప్రయత్నాలను ప్రారంభించగా.. ప్రభుత్వాన్ని ఓడించేందుకు కాంగ్రెస్ ఇతర ప్రతిపక్ష పార్టీలతో కలిసి రాజకీయ పావులను కదపడం ప్రారంభించింది. మమతా బెనర్జీకి చెందిన టీఎంసీ, ఉద్ధవ్ థాకరే శివసేన (యూబీటీ)లలో తిరుగుబాట్లు, శరద్ పవార్ రాజకీయ వైఖరిలో మార్పు ఉన్నప్పటికీ.. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో ఉద్రిక్తతలు తగ్గలేదు. మూడింట రెండు వంతుల మెజారిటీకి ఎన్డీఏ ఇంకా ఆరు అడుగుల దూరంలో ఉంది. అంటే దానికి ఆరుగురు లోక్‌సభ ఎంపీల మద్దతు అవసరం. అందువల్ల, డీలిమిటేషన్ బిల్లుకు మద్దతు కూడగట్టేందుకు మోదీ ప్రభుత్వం జులై 19న అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు రాజకీయ దృష్టిని ఆకర్షిస్తున్న తరుణంలో బీజేపీలో ఇప్పటికే వరుస సమావేశాలు ప్రారంభమయ్యాయి. గత వారం రోజులుగా బీజేపీ నాయకత్వం పలు కీలక సమావేశాలు నిర్వహించింది. వీటిలో అత్యంత ముఖ్యమైన సమావేశం ప్రధాని మోదీ నివాసంలో జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్గనైజేషన్ జనరల్ సెక్రటరీ బీఎల్ సంతోష్ హాజరయ్యారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు వ్యూహాన్ని రూపొందించడమే ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశం. అయితే ప్రధానమంత్రి నివాసంలో జరిగిన సమావేశానికి బీఎల్ సంతోష్ హాజరుకావడాన్ని, కొత్త బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ బృందాన్ని త్వరలో ప్రకటించవచ్చనే సంకేతంగా కూడా పరిగణిస్తున్నారు.కొత్త జాతీయ బృందం గురించి గత కొన్ని రోజులుగా సంస్థలో విస్తృత చర్చలు జరుగుతున్నాయి. వివిధ రాష్ట్రాల నుంచి కాబోయే కార్యవర్గ సభ్యుల పేర్లను కోరారు. ఈ పేర్ల నుంచి కొత్త బృందాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ప్రధానమంత్రి నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ సంస్థాగత మార్పుల గురించే కాకుండా,, వర్షాకాల సమావేశాల సమయంలో ప్రభుత్వ వ్యూహం, ప్రతిపక్షాల వైఖరి, పార్లమెంటులో ప్రవేశపెట్టబోయే బిల్లులపై కూడా వివరంగా చర్చించినట్లు రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ చర్చలలో, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్‌కు సంబంధించిన బిల్లుల గురించి చర్చించినట్లుగా సమాచారం. బలంగా ఉన్న ప్రభుత్వం ఈ అంశాలపై మోదీ ప్రభుత్వం ముందుకు సాగగలదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రభుత్వం గతంలో కంటే బలమైన స్థితిలో కనిపిస్తుండగా.. ప్రతిపక్షం సాపేక్షంగా బలహీనంగా కనిపిస్తోందని ప్రభుత్వం వాదిస్తోంది. కొన్ని ప్రాంతీయ పార్టీల వైఖరి కూడా ప్రభుత్వానికి కీలకం కావచ్చు. 22 మంది ఎంపీలు ఉన్న డీఎంకే వంటి పార్టీలు కొన్ని అంశాలపై ప్రభుత్వానికి మద్దతు ఇవ్వవచ్చని ప్రచారం జరుగుతోంది. డీఎంకే రాజకీయ వైఖరి కాంగ్రెస్ వైఖరికి భిన్నంగా ఉండవచ్చని.. అనేక విషయాలపై కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవచ్చని ఒక సీనియర్ బీజేపీ నాయకుడు అంటున్నారు. ఏప్రిల్‌లో ప్రవేశపెట్టిన డీలిమిటేషన్ బిల్లును డీఎంకే తీవ్రంగా వ్యతిరేకించింది, కానీ తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల తర్వాత పరిస్థితి మారిపోయింది. కాంగ్రెస్‌తో డీఎంకే పొత్తు విచ్ఛిన్నమైంది. సభలో కాంగ్రెస్ నుంచి విడిగా కూర్చోవాలని డీఎంకే నిర్ణయించడం, డీఎంకేపై ప్రభుత్వ అంచనాలను మరింత పెంచింది. లోక్‌సభలోని మొత్తం 543 స్థానాలను లక్ష్యంగా చేసుకుంది, వాటిలో ప్రస్తుతం మూడు ఖాళీగా ఉన్నాయి. తత్ఫలితంగా రాజ్యాంగాన్ని సవరించడానికి మూడింట రెండు వంతుల మెజారిటీ, అంటే 360 మంది సభ్యులు అవసరం. ఏప్రిల్‌లో ఎన్డీఏ 298 మంది ఎంపీల మద్దతును పొందింది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏకు ఇప్పుడు 293 మంది ఎంపీల మద్దతు ఉంది. తృణమూల్ కాంగ్రెస్ నుంచి చీలిపోయిన ఎన్సీపీఐకి చెందిన 20 మంది ఎంపీల, అలాగే డీఎంకేకు చెందిన 22 మంది ఎంపీల మద్దతును కూడా ప్రభుత్వం పొందగలిగితే, పార్లమెంటులో ప్రభుత్వ స్థానం మరింత బలోపేతం కావచ్చు. ప్రస్తుత గణాంకాల ప్రకారం, ఎన్డీఏకు ప్రస్తుతం సుమారు 293 మంది ఎంపీలు ఉన్నారు. ఎన్‌సీపీఐ నుంచి 20 మంది, డీఎంకే నుంచి 22 మంది ఎంపీలను కలుపుకుంటే, ఈ సంఖ్య సుమారు 335కు చేరుతుంది. అంతేకాకుండా ప్రభుత్వానికి అప్పుడప్పుడు నలుగురు వైఎస్సార్‌సీపీ ఎంపీలు, ఒక స్వతంత్ర ఎంపీ నుంచి కూడా మద్దతు లభించింది.

తత్ఫలితంగా ఈ సంఖ్య సుమారు 340కి చేరవచ్చు. ఇటీవల మహారాష్ట్ర రాజకీయాల్లో కూడా గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ఉద్ధవ్ థాకరే వర్గానికి చెందిన ఆరుగురు ఎంపీలతో పాటు ఏక్‌నాథ్ షిండే కూడా ఎన్డీఏ మద్దతుకు చేరితే, కూటమి బలం సుమారు 346 ఎంపీలకు చేరవచ్చు. శరద్ పవార్ పార్టీకి చెందిన ఎనిమిది మంది ఎంపీలు కూడా ప్రభుత్వానికి మద్దతు ఇస్తే, ఎన్డీఏ బలం 354 ఎంపీలకు పెరగవచ్చు. ఈ పరిస్థితిలో మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించడానికి మరో ఆరుగురు ఎంపీల మద్దతు మాత్రమే అవసరం అవుతుంది. ప్రభుత్వం ఆరుగురు ఎంపీలను ఎలా సమీకరిస్తుంది? మోదీ ప్రభుత్వం తన మిషన్ 360ని సాధించడానికి ఇంకా ఆరు అడుగుల దూరంలో ఉంది, అంటే మూడింట రెండు వంతుల మెజారిటీ సాధించడానికి దానికి అదనంగా ఆరుగురు ఎంపీల మద్దతు అవసరం. ఈ రాజకీయ సమీకరణాల మధ్య గత కొన్ని రోజులుగా బీజేపీ నాయకత్వం మరింత చురుకుగా ఉంది. హోం మంత్రి అమిత్ షా ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో సమావేశమయ్యారు. ఆయన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, షిండే వర్గంలో చేరిన ఆరుగురు ఎంపీలతో కూడా విడివిడిగా సమావేశాలు నిర్వహించారు. మూడింట రెండు వంతుల మెజారిటీని సాధించడమే అమిత్ షా పర్యటన వెనుక ఉన్న కారణం కావచ్చు. ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ కూడా ఇటీవల మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులకు తన మద్దతును తెలిపారు. కానీ ఆయన షరతులను ప్రభుత్వం అంగీకరించడం కష్టం. ఇప్పుడు, ఉద్ధవ్ థాకరే పార్టీకి చెందిన ఎంపీ సంజయ్ రౌత్ కూడా కొన్ని సూచనలు ఇచ్చారు. ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరిస్తే, వాటికి మద్దతు ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తామని ఆయన అన్నారు. ఉద్ధవ్ పార్టీకి ముగ్గురు లోక్‌సభ ఎంపీలు ఉన్నారు, వారి మద్దతు కూడా లభిస్తే, ఆ పార్టీకి మూడింట రెండు వంతుల మార్కుకు కేవలం ముగ్గురు ఎంపీల ఓట్లు తక్కువవుతాయి. ఇలాంటి పరిస్థితుల్లో, మమతా బెనర్జీకి మద్దతిస్తున్న ఎనిమిది మంది ఎంపీలలో కొందరి మద్దతును బీజేపీ పొందగలిగితే, అది సులభంగా మూడింట రెండు వంతుల మార్కును చేరుకుంటుంది. వర్షాకాల సమావేశాలకు ప్రతిపక్షాల మద్దతు కూడగట్టేందుకు కేంద్ర ప్రభుత్వం జులై 19న అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో వర్షాకాల సమావేశాల అజెండాపై ప్రభుత్వం ప్రతిపక్షాలకు, ఇతర రాజకీయ పార్టీలకు వివరించి, పార్లమెంటులో ఏ బిల్లులను ప్రవేశపెట్టనుందో తెలియజేస్తుంది.

అనంతరం జులై 20న వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానుండగా.. జులై 21న ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగించనున్నారు .వర్షాకాల సమావేశాల నేపథ్యంలో ఢిల్లీలో రాజకీయ కార్యకలాపాలు క్రమంగా పెరుగుతున్నాయి. నిరంతర సమావేశాలు, మారుతున్న రాజకీయ పరిస్థితులు ఈ పార్లమెంట్ సమావేశాలను అత్యంత ముఖ్యమైనవిగా మార్చాయి. ప్రభుత్వం పార్లమెంట్‌లో ఏ ప్రధాన బిల్లులను ప్రవేశపెడుతుంది, వాటి ఆమోదాన్ని నిర్ధారించడానికి ఎలాంటి రాజకీయ వ్యూహాలను అవలంబిస్తుంది అనే దానిపై ఇప్పుడు అందరి దృష్టి ఉంది.

# అమెరికా వీసా రూల్స్ లో భారీ మార్పులు..




### భారతీయ విద్యార్థులకు బిగ్ షాక్..!

**న్యూఢిల్లీ, జులై 16 :** అమెరికా వెళ్లాలని చాలామంది డ్రీమ్ గా పెట్టుకుంటారు. ఉన్నత విద్య, ఉపాధి కోసం ప్రపంచ దేశాల నుంచి అమెరికా వెళ్తుంటారు. అలాగే భారత్ నుంచి కూడా నిత్యం వేలాది మంది యువతీయువకులు అమెరికాకు పయనమవుతుంటారు. అక్కడే ఏదైనా ఉద్యోగంలో చేరి డబ్బు సంపాదించాలని కలలు కంటూ ఉంటారు. అయితే ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లాలని అనుకునే వారికి అక్కడి ట్రంప్ ప్రభుత్వం బిగ్ షాక్ ఇచ్చింది. అమెరికా వీసా నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. ఈ మేరకు యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ సరికొత్త నిబంధనను తెరపైకి తెచ్చింది. దశాబ్దాలుగా అమల్లో ఉన్న డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్ విధానానికి ఇక ముగింపు పలుకుతూ.. విద్యార్థులకు నిర్దిష్ట కాలపరిమితితో అమెరికాలో ఉండే విధానాన్ని తీసుకురావాలని నిర్ణయానికి వచ్చింది. యూఎస్ వీసా సిస్టమ్ పై పర్యవేక్షణ పెంచడం.. అలాగే జాతీయ భద్రతను బలోపేతం చేయడమే లక్ష్యంగా ట్రంప్ సర్కార్ ఈ కఠిన నిర్ణయం దిశగా ఆలోచన చేస్తోంది. అమెరికాలో ప్రస్తుతం డ్యూరేషన్ ఆఫ్ స్టేటస్ ప్రకారం ఎఫ్-1 వీసా కలిగిన విద్యార్థులు తమ కోర్సు పూర్తయ్యే వరకూ అమెరికాలో చట్టబద్ధంగా ఉండే అధికారం ఉంది. అయితే ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన రూల్ ప్రకారం.. ఎఫ్-1 విద్యార్థులకు సాధారణంగా నాలుగేళ్ల వరకు మాత్రమే అమెరికాలో ఉండేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఒకవేళ ఈ సమయంలోపు స్టడీస్ పూర్తికాకపోతే అదనపు గడువు కోసం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాలి. ఈ నిబంధన కారణంగా ఎఫ్-1 విద్యార్థులతో పాటు జే-1 ఎక్స్ ఛేంజ్ విజిటర్లు, విదేశీ మీడియా ప్రతినిధులకు జారీ చేసే ఐ వీసాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు యూఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ (ఐఎూ) ఈ సరికొత్త రూల్స్ ను ప్రతిపాదించింది. అయితే.. ఈ ప్రతిపాదన వెంటనే అమలు కాకపోవచ్చు. దీనికి ముందుగా అమెరికన్ కాంగ్రెస్ సమీక్ష, ఆమోదం తప్పనిసరి కావాలి. కానీ భారతీయ విద్యార్థుల్లో మాత్రం ఈ రూల్ కారణంగా ఆందోళన నెలకొంది.

# మమతా బెనర్జీకి బిగ్ షాక్





### బెంగాల్ నటి, ఎంపీ రుక్మిణి మల్లిక్ రాజీనామా

పశ్చిమ్ బెంగాల్ లోని తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో రాజీనామాల పర్వం కొనసాగుతూనే ఉంది. ఇటీవల టీఎంసీ ఎమ్మెల్యే, సీనియర్ నేత మదన్ మిత్ర తన పదవికి రాజీనామా చేసి రెబల్ క్యాంప్ లో చేరిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా టీఎంసీ రాజ్యసభ ఎంపీ, బెంగాల్ నటి రుక్మిణి మల్లిక్ కూడా రాజీనామా చేశారు. తన రాజ్యసభ సభ్యత్వాన్ని తక్షణమే ఆమోదించాలని ఈ మేరకు రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ కు లేఖ రాశారు. రుక్మిణి మల్లిక్ రాజీనామాలో టీఎంసీ నుంచి రాజీనామా చేసిన ఎంపీల సంఖ్య నాలుగుకు చేరింది. ఇదివరకే రాజ్యసభ ఎంపీలు సుఖేందు శేఖర్ రాయ్, సుస్మితా దేవ్, ప్రకాశ్ చిక్ బరాయిక్ లు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఇక బెంగాల్ టీఎంసీ రాజ్యసభ ఎంపీ కోయల్ మల్లిక్ నిర్ణయం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఆమె ఎంపీగా ప్రమాణస్వీకారం చేసిన మూడు నెలలకే రాజీనామా చేయడం గమనార్హం. ఈ మేరకు రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ కు రాజీనామా లేఖను సమర్పించారు. కోయల్ మల్లిక్ విషయానికి వస్తే బెంగాల్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఆమె చాలా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె ప్రముఖ నటుడు రంజిత్ మల్లిక్ కుమార్తె. 2003 లో చిత్ర సీమలోకి అడుగుపెట్టారు. తన కెరీర్ లో ఎన్నో విజయవంతమైన సినిమాల్లో నటించారు. ఈ ఏడాదిలోనే ఆమె నటనకు స్వస్తి చెప్పి రాజకీయాల్లోకి ప్రవేశించారు. టీఎంసీలో చేరారు. అలా రాజ్యసభకు నామినేట్ అయ్యారు. ఈ ఏడాది ఏప్రిల్ లో ఆమెను టీఎంసీ నుంచి రాజ్యసభ ఎంపీగా నామినేట్ చేస్తూ మమతా బెనర్జీ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏప్రిల్ 6 న రాజ్యసభ ఎంపీగా కోయల్ మల్లిక్ ప్రమాణస్వీకారం చేశారు. దాంతో దేశ రాజకీయాల్లోకి ఆమె అడుగుపెట్టారు. అయితే కొద్ది కాలానికి అంటే కేవలం మూడు నెలలకే ఆమె తన ఎంపీ పదవికి రాజీనామా చేశారు. దాంతో టీఎంసీ నుంచి రాజీనామా చేసిన నాలుగో ఎంపీగా కోయల్ మల్లిక్ నిలిచారు. 2013 లో కోయల్ మల్లిక్.. మూవీ ప్రొడ్యూసర్ నిస్పాల్ సింగ్ రాణే ను వివాహం చేసుకున్నారు. అయితే ఆ విషయాన్ని ఆమె 2020 లో అధికారికంగా ప్రకటించడం గమనార్హం. ఈ దంపతులకు కుమారుడు కబీర్ సింగ్, ఓ కుమార్తె ఉన్నారు. ప్రస్తుతం కోయల్ మల్లిక్ రాజీనామా చేయడంతో బెంగాల్ రాజకీయాలు మరోసారి హాట్ టాపిక్ గా మారాయి.

## NEET 2026 ఫలితాలు విడుదల..




**న్యూఢిల్లీ, జులై 16 :** NEET 2026 రీఎగ్జామ్ ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (NTA) గురువారం రాత్రి విడుదల చేసింది. ఈ పరీక్షలో 19 మంది విద్యార్థులు 720 మా ర్కులకు గాను 700 మార్కులు సాధించారు. అలాగే 1,492 మంది విద్యార్థులు 650 కు పైగా మార్కులు సాధించారు. ఈ రీ ఎగ్జామ్ లో పంజాబ్ రాష్ట్రానికి చెందిన ఆర్యన్ గుప్తా, హరియాణా రాష్ట్రానికి చెందిన ప్రన్షుల్ భన్సాల్ 715 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ఇక గతనెల 21న దేశవ్యాప్తంగా చీజుజు 2026 రీఎగ్జామ్‌ను దాదాపు 20 లక్షల మంది రాయగా 11.21 లక్షల మంది క్వాలిఫై అయ్యారని NTA తెలిపింది. 720మార్కులకుగాను 138మందికి 690కు పైగా మార్కులు వచ్చాయని పేర్కొంది. అలాగే 10,160 మందికి 600 మార్కులు.. 90,780 మందికి 500 పైగా మార్కులు వచ్చాయని తెలిపింది. కాగా మే 3న నీట్ పరీక్ష జరగ్గా.. అది లీక్ కావడంతో జూన్ 21నరీఎగ్జామ్ నిర్వహించిన సంగతి తెలిసిందే. 2026 నీట్ యూజీ రీఎగ్జామ్ రిజల్ట్స్‌ను ఎలా చేసుకోవా లంటే..? ముందుగా విద్యార్థులు neet.nta.nic.in అధికారిక వెబ్ సైట్ ను సంప్రదించాలి. వ్యక్తిగత డీటెయిల్స్ ఎంటర్ చేసి లాగిన్ అవ్వాలి. ఆ తర్వాత NEET UG 2026 answer key పైన క్లిక్ చేయాలి.ఈ లింక్‌హోమ్ పేజీపైనే ఉంటుంది. ఈ లింక్‌ను క్లిక్ చేయగానే కొత్తగా విండో ఓపెన్‌అవుతుంది.అందులో ఫైనల్ ఆన్సర్‌కీ ఉంటుంది.దానిని డౌన్‌లోడ్ చేసుకోవాలి.

# కీలక బిల్లుల వేళ ఎంపీలకు కీలక మార్గదర్శకాలు..!!



ఈ సారి పార్లమెంట్ సమావేశాలకు ప్రత్యేకత ఉంది. కీలక బిల్లులను ప్రవేశ పెట్టేందుకు కేంద్రం సిద్ధం అవుతోంది. అందులో భాగంగా కావాల్సిన మెజార్టీ లెక్కలను సిద్ధం చేస్తోంది. దేశ రాజకీయ ముఖచిత్రం మార్చే బిల్లులు కావటంతో.. రాజకీయంగా ఉత్కంఠ పెరుగుతోంది. ఈ సమయంలోనే సమావేశాల ప్రారంభ వేళ ఎంపీలకు లోక్‌సభ సచివాలయం కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా చేసిన ఈ సూచనలు ఇప్పుడు రాజకీయంగా ఆసక్తి కరంగా మారుతున్నాయి. ఈ నెల 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆగస్టు 17వ తేదీ వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈ సారి సమావేశాల్లో ప్రతిష్ఠాత్మక బిల్లులను ప్రవేశ పెట్టేందుకు కేంద్రం సిద్ధం అవుతోంది. ఇందు కోసం అవసరమైన మెజార్టీని సిద్ధం చేసుకుంటోంది. ఊహించని రాజకీయ లెక్కలకు ఈ సారి పార్లమెంట్ వేదికగా మారే అవకాశం కనిపిస్తోంది. ఇదే సమయంలో లోక్‌సభ సచివాలయం ఎంపీల కోసం సరికొత్త మార్గదర్శకాలను జారీ చేస్తూ అధికారిక బులిటెన్ విడుదల చేసింది. సభలో ప్రజాప్రతినిధుల వ్యక్తిగత గోప్యతను కాపాడటంతో పాటు పార్లమెంటు అంతర్గత భద్రతను మరింత బలోపేతం చేయడంపై ఈసారి ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా.. సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలపై సచివాలయం పూర్తిస్థాయి ఆంక్షలు విధించింది. సభా రికార్డులకు భిన్నంగా రహస్యంగా చిత్రాలు తీయడం, వీడియోలు రికార్డ్ చేయడం వంటి అనధికారిక చర్యలకు ఆస్కారం లేకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. కాగా.. డిజిటల్ భద్రతా ప్రమాణాల దృష్ట్యా సభలోకి ప్రవేశించే ప్రతి ఒక్కరూ ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. తాజాగా జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ఈ సమావేశాలకు హాజరయ్యే సభ్యులు సభలోకి స్మార్ట్ వాచీలు, స్మార్ట్ కళ్లద్దాలు, పెన్ కెమెరాల వంటి ఎలాంటి నిఘా ఆధారిత గ్యాడ్జెట్లనూ తీసుకురావద్దని స్పష్టం చేసారు. దీంతో పాటుగా.. సభ్యులు సాధారణంగా నిర్వహించే నిరసనల పైన స్పష్టత ఇచ్చింది.



## మిడ్ మానేరు నీళ్ల విడుదలకు రైతుల ధర్నా..
## పోత్తూరు బ్రిడ్జిపై ఆందోళన..

**బలగం టీవీ, ఇల్లంతకుంట:**

మిడ్ మానేరు జలాశయం నుంచి వెంటనే సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండలం, పోత్తూరు బ్రిడ్జిపై గురువారం రైతులు ధర్నా నిర్వహించారు. నీటి విడుదలలో జరుగుతున్న జాప్యంపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన పంప్ హౌస్‌లు సిద్ధంగా ఉన్నప్పటికీ, మిడ్ మానేరు నుంచి నీటిని విడుదల చేయకపోవడంతో సాగు పనులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని రైతులు తెలిపారు. ఇప్పటికే వరి పంటలకు నీటి అవసరం పెరిగిందని, ఆలస్యం కొనసాగితే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మిడ్ మానేరు జలాశయం నుంచి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నీటి విడుదల జరిగే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని రైతులు హెచ్చరించారు.

## సిరిసిలలో రెస్టారెంట్‌లో ఫుడ్ పాయిజన్ కలకలం..
### బిర్యానీ తిన్న నలుగురు యువకులు అస్వస్థత..

**బలగం టీవీ, సిరిసిల్ల:**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో మరోసారి ఫుడ్ పాయిజన్ ఘటన కలకలం రేపింది. సిరిసిల్ల పట్టణంలోని బకాసుర రెస్టారెంట్‌లో మండి బిర్యానీ తిన్న నలుగురు యువకులు కొద్దిసేపటికే వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. బాధితుల్లో ఒకరి పరిస్థితి విషమించడంతో వెంటనే జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మిగిలిన ముగ్గురు సమీపంలోని ఆర్‌ఎంపీ వద్ద ప్రాథమిక చికిత్స పొందారు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

## ఎల్‌ఓసి మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**బలగం టీవీ, వేములవాడ:**

వేములవాడ పట్టణం గాంధీనగర్ కు చెందిన గౌడ కమల అనారోగ్యంతో అత్యవసర చికిత్స అవసరమైన విషయం తెలుసుకున్న వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తక్షణమే స్పందించారు. నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి ప్రత్యేక చికిత్స అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వం నుండి 2,00,000 రూపాయల విలువ గల LOC ను వైద్య ఖర్చుల కోసం వెంటనే మంజూరు చేయించారు. ఈ సహాయం అందించడంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి యాస వెనుక ఓ ఊరి చరిత్ర ఉంటుంది...
### యాస... మన అస్తిత్వపు స్వరం

**పత్తిపాటి మంజుల**



**బలగం టీవీ, బోయినిపల్లి:**

యాసను చూసి మనిషిని కొలవకు...!

ఎందుకంటే... యాస వెనుక ఒక ఊరి ఊపిరి ఉంటుంది... ఆ ఊరి మట్టి పరిమళం ఉంటుంది... ఆ మట్టిలో తరతరాల మమకారం ఉంటుంది... ఆ మాటల్లో మనసుల మధురం ఉంటుంది...!

పుస్తకాల్లో భాషకు అక్షరాల అందం ఉంటే... పల్లె పెదవుల పలుకుల్లో జీవన గంధం ఉంటుంది...! గ్రంథాల్లో వ్యాకరణం ఉంటే... గ్రామీణ యాసలో అనుభవాల ఆభరణం ఉంటుంది...!

అది బడిలో బోధించిన భాష కాదు... అమ్మ ఒడిలో ఆలపించిన ఆప్యాయ గీతం... నాన్న నుదుటి చెమటలో నిండిన జీవన జ్యోతి... రైతు నేలతో పలికిన పచ్చని మాట... కూలీ కష్టంలో వినిపించిన నిజమైన గీతం..!

యాసను హేళన చేయడం అంటే... ఒక మాటను కాదు... ఒక మనిషి మూలాలను మట్టుబెట్టడం... అతని ఊరి గౌరవాన్ని గాయపరచడం... అతని జ్ఞాపకాల జాడలను చెరిపివేయడం...!

ప్రతి యాస వెనుక ఒక యుగం ఉంటుంది... ప్రతి పలుకు వెనుక ఒక అనుభవం ఉంటుంది... ప్రతి మాటలో ఒక మనిషి మనసు ఉంటుంది... ప్రతి స్వరంలో ఒక సంస్కృతి శ్వాసిస్తుంది...

యాస మారితే మనిషి మారడు... మాట మారినా మనసు మారదు... పలుకు మారినా పుట్టిన నేల మారదు... మారేది కేవలం భాషకు వచ్చిన భిన్నమైన అందం మాత్రమే..!

కాబట్టి... యాసలను ఆదరిద్దాం... భాషలను ప్రేమిద్దాం... భిన్నత్వంలోని అందాన్ని ఆస్వాదిద్దాం...!

ఎందుకంటే... భాష మనల్ని కలుపుతుంది... యాస మన మూలాలను నిలుపుతుంది... యాసను గౌరవించడం అంటే... మన సంస్కృతికి శిరస్సు వంచి నమస్కరించడం మాత్రమే..!

అదే నిజమైన విద్య... అదే నిజమైన వినయం... అదే నిజమైన సంస్కారం... అదే నిజమైన నాగరికత.

**రచన: మంజుల పత్తిపాటి**
**మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్**
**యాదాద్రి భువనగిరి జిల్లా**
**తెలంగాణ రాష్ట్రం చరవాణి 9347042218.**



## పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేవలో పాల్గొని మొక్క నాటిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజు..

**బలగం టీవీ, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కేంద్రానికి చెందిన బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకుడు బోయిని రాజు పుట్టినరోజు సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేవలో భాగంగా బిఆర్ఎస్ నాయకులతో కలిసి ముందుగా మొక్కను నాటారు. అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు బోయినీ రాజు.

ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. ఈ రోజు నా పుట్టినరోజు పురస్కరించుకోని సంతోష్ కుమార్ చేపట్టిన ఇండియా ఛాలెంజ్ లో పాల్గొని మొక్క నాటడం సంతోషంగా ఉందని, అలాగే ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో వర్షాలు లేక రైతులు అల్లాడుతున్నారని, సరైన చెట్లు లేక ఉష్ణోగ్రతలు ఎక్కువ అవుతున్నాయని, కాలుష్యం పెరిగి పర్యావరణానికి ఇబ్బంది కలుగుతున్న సమయంలో మన సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, పర్యావరణానికి కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, నాయకులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, అక్కనపల్లి కర్ణాకర్, కన్నం సాగర్, నల్లగొండ అనిల్, సిద్ధు, మధు, బుర్ర పూర్ణచందు, నాగరాజు, మరియు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యాక్షన్ ప్లాన్ ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేయాలి..

**- క్షేత్రస్థాయిలో పరిశీలించి.. పనుల్లో వేగం పెంచాలి..**
**- మొక్కలు నాటేందుకు సర్వం సిద్ధం చేయాలి..**
**- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

యాక్షన్ ప్లాన్ ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని, నిర్మాణాల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణాల పురోగతి, వన మహోత్సవంపై గృహనిర్మాణ శాఖ, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, అధికారులతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలతో పాటు అన్ని మండలాల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు మంజూరు చేసిన గృహాలు, వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న వివరాలతో పాటు, పూర్తయిన ఇండ్ల వివరాలను గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఎంపీడీఓ లు కలెక్టర్ కు తెలిపారు.

ఇండ్లు లేని పేదల కలలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేస్తుందని తెలిపారు. గుడిసెలు, రేకుల షెడ్లలో నివసిస్తున్న వారికి పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని అన్నారు.

దశల వారీగా ప్రగతిలో ఉన్న ఇండ్లను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసి గృహప్రవేశాలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓ లు, ఏఈ లు ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని పరిశీలించి, లబ్ధిదారులు ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. రోజూ వారీగా ఇండ్లను లక్ష్యం మేరకు పూర్తి చేయాలని సూచించారు.

నిర్మాణాల మంజూరు ప్రక్రియలో అధికారులు అలసత్వం వహించకూడదని స్పష్టం చేశారు. నిజమైన అర్హులకే ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని ఆదేశించారు. రెండవ దశ నిర్మాణాల మంజూరుపై ఆరా తీసిన కలెక్టర్, నిర్మాణానికి ఆసక్తి ఉన్న అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేయాలని అన్నారు.

**మొక్కలు నాటేందుకు సర్వం సిద్ధం చేయాలి..**

వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా లక్ష్యం మేరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో మొక్కలు నాటేందుకు సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మొక్కలు నాటేందుకు సరిపడా సిద్ధంగా ఉంచాలని, గుంతలు తీసి పెట్టాలని సూచించారు. టెలీ కాన్ఫరెన్స్ లో హౌసింగ్ పీడీ వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీపీఓ జయశీల తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో రాజన్న సిరిసిల్లను అగ్రస్థానంలో నిలపాలి..

**- డీఎంహెచ్‌వో డాక్టర్ ఆంజెల అల్ఫ్రెడ్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**




జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో రాజన్న సిరిసిల్ల జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఆంజెల అల్ఫ్రెడ్ సూచించారు. ఈ మేరకు కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నాగేంద్రబాబు, వివిధ కార్యక్రమాల అధికారులతో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు.

క్షేత్రస్థాయిలో పనిచేసే వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బందితో సమన్వయం చేసుకుని ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో సిజేరియన్ ప్రసవాల శాతం అధికంగా ఉండటంపై ఆందోళన వ్యక్తం చేసిన ఆమె, గర్భిణులు మరియు వారి కుటుంబ సభ్యులకు సాధారణ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా మొదటిసారి గర్భం దాల్చిన మహిళలకు గర్భధారణ సమయంలో యోగా శిక్షణ అందించడంతో పాటు, వారి కుటుంబంలోని పెద్దలకు కూడా సాధారణ ప్రసవం ప్రాముఖ్యతను వివరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందించే మందులు, సేవలను సద్వినియోగం చేసుకునేలా ఆరోగ్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని తెలిపారు.

మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించడంలో హెచ్‌పీవీ (HPV) వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని డాక్టర్ ఆంజెల అల్ఫ్రెడ్ పేర్కొన్నారు. ప్రస్తుతం సంవత్సరాలు పూర్తై 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు ఈ టీకా అందిస్తున్నందున, టీకాపై ఉన్న అపోహలను వీడి ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు అర్హులైన బాలికలు తప్పనిసరిగా వ్యాక్సిన్ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ తనిఖీ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నాగేంద్రబాబు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సంపత్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ నయీమ్, కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సురేష్, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..



**- శ్రీగాధ, రాజుపేట గ్రామాల్లో రూ.2.24 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..**
**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు**

**టీవీ, రాజన్న సిరిసిల్ల:**

శ్రీగాధ, రాజుపేట గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు పంపిణీ చేశారు. లబ్ధిదారులు లత, శిరీష, ప్రకాష్, సుష్మలకు మొత్తం రూ.2,24,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు.

ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ ఆసుపత్రుల్లోనూ విస్తృతంగా అమలు చేస్తోందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళలను వ్యాపార రంగంలోకి తీసుకువచ్చి స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అలాగే నవంబర్ నెల నుంచి "ఇందిరమ్మ ఇన్సూరెన్స్" పథకాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా భూమిలేని రైతు కుటుంబాలకు కూడా రూ.5 లక్షల బీమా సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు.

ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని పర్శ హన్మాండ్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల శ్రీనివాస్ గౌడ్, పర్శ శ్రీనివాస్, అల్లే రాజం, దిడ్డి నవీన్, పెద్ది లక్ష్మణ్, అల్లే రాజయ్య, దిడ్డి కిష్టయ్య, గొరినేని భగవంతరావు, శ్రావణ్ రావు, నర్సింలు, బండి సత్యం, తొండ్ల నర్సింలు, స్వామి, శేఖర్, రమేష్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యానికి పెద్దపీట..

**పోతుగల్ ప్రభుత్వ పాఠశాలలో నూలిపురుగుల నివారణ కార్యక్రమం..**

**- విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**




తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోతుగల్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా 1 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బెండజోల్ (డీవార్మింగ్) మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు స్వయంగా ఆల్బెండజోల్ మాత్రలు అందజేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ ఆపిజ విద్యార్థులకు చుక్కల మందు అందించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పిల్లల ఆరోగ్యాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. నూలిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవడం ద్వారా రక్తహీనత తగ్గడంతో పాటు పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రతి అర్హత గల బాలబాలిక ఈ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, చేతులను శుభ్రంగా కడుక్కోవడం, కాచి చల్లార్చిన నీటిని తాగడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం వంటి ఆరోగ్య సూత్రాలపై వివరించారు. నూలిపురుగుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు డాక్టర్ ఆపిజ, స్థానిక వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రామ పంచాయతీ, వైద్య శాఖ, విద్యాశాఖ సిబ్బందిని గ్రామస్తులు అభినందించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణలో వాహనదారులు, ప్రజలు భాగస్వామ్యం కావాలి..

**- రోడ్డు ప్రమాదాల నియత్రణయే లక్ష్యంగా ప్రమాదాలు జరుగు(బ్లాక్ స్పాట్స్) ప్రదేశాలు సందర్శన..**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**




రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే గురువారం రోజున బోయినపల్లి మండలం కోదురుపాక చౌరస్తాలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రాంతాన్ని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, బోయినపల్లి ఎస్ఐ లతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా ప్రమాదాలకు దారితీసే కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజల విలువైన ప్రాణాలను కాపాడేందుకు ప్రమాదకర ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు నిర్మించడం, స్ట్రీట్ లైటింగ్ కల్పించడం,రోడ్డు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటిస్తూ అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా వినియోగించి సురక్షిత ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.





అనంతరం మిడ్ మానేర్ డ్యామ్‌ను సందర్శించి, సంబంధిత ఇంజనీర్లతో డ్యామ్ భద్రత మరియు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు. డ్యామ్ పరిసర ప్రాంతాల్లో ప్రజల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ఎస్పీ వెంట వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.

# ప్రతి విద్యార్థి లక్ష్యం చేరుకోవాలి

**- కలెక్టర్ గరిమ అగ్రవాల్**

బలగం టీవీ,వేములవాడ,

ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని.. తాము అనుకున్న లక్ష్యం చేరుకోవాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు .

వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో యూనిఫాంల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై విద్యార్థులకు అందజేశారు.

ఈ సందర్భంగా విద్యాలయంలోని స్టోర్ రూమ్ లో బియ్యం, కూరగాయలు, పండ్లు, నెయ్యి, ఇతర పదార్థాల నాణ్యత, గడువు తేదీని తనిఖీ చేశారు. మెనూ చార్ట్ పరిశీలించి.. ఏ ఏ ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నారో పరిశీలించారు. విద్యాలయంలో చదివి ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులు ప్రస్తుతం ఎక్కడ చదువుతున్నారో ఆరా తీశారు. కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని దానికి అనుగుణంగా ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో ప్రవేశానికి చాలా మంది పోటీ పడతారని, ఇక్కడ చదివే మంచి అవకాశం విద్యార్థులకు వచ్చిందని పేర్కొన్నారు. విద్యార్థులు రోజు ఆటలు ఆడాలని.. మంచిగా చదవాలని సూచించారు. చదువు మధ్యలో మానేయవద్దని, ఉన్నత విద్యాభ్యాసం చేయాలని పిలుపు నిచ్చారు.



విద్యార్థులు వివిధ వృత్తులు, ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. అప్పుడే మహిళ సాధికారత సాధ్యమని తెలిపారు. విద్యార్థులకు మహిళా సంఘాల వారితో యూనిఫాంలు కుట్టిస్తున్నామని, వారికి ఉపాధి దొరుకుతుందని తెలిపారు. ప్రతి రెసిడెన్షియల్ విద్యాలయాల్లో తనిఖీ కోసం ఒక మండల, జిల్లా స్థాయి అధికారులను కేటాయించామని వివరించారు. వారు విద్యాలయం తనిఖీ చేసి.. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారని పేర్కొన్నారు. విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

కార్యక్రమంలో డీఈఓ మొండయ్య, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ అబూబాకర్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# నిబంధనలు పాటించండి.. కుటుంబాన్ని కాపాడుకోండి..!



**- మానాల గ్రామంలో వాహనదారులకు ఎస్సై మోతిరాం సీరియస్ హెచ్చరిక..**

**- హెల్మెట్, లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుంటే చట్టపరమైన చర్యలు తప్పవు..**

**- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రాణాలకు భద్రత..**

బలగం టీవీ, రుద్రంగి :

రోడ్డు నిబంధనలు ఉల్లంఘించి నిర్లక్ష్యంగా వ్యవహరించే వాహనదారులపై ఇకపై కఠిన చర్యలు తప్పవని రుద్రంగి ఎస్సై మోతిరాం హెచ్చరించారు. రుద్రంగి మండలం మానాల గ్రామంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులు, యువతను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రాణాలను కాపాడుకోవడానికి ట్రాఫిక్ నిబంధనలే రక్షణ కవచమని, వాటిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం, ఇన్సూరెన్స్ లేని వాహనాలను రోడ్డుపైకి తీసుకురావడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలతో పాటు అవసరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి చర్యలు ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. ఒక్క నిర్లక్ష్యం జీవితాంతం బాధను మిగులుస్తుందని, కాబట్టి ప్రతి వాహనదారుడు తన కుటుంబాన్ని గుర్తు పెట్టుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

రోడ్డు భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఎస్సై మోతిరాం పేర్కొన్నారు. నిబంధనలు పాటించే వారికే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని, ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూలీలు ప్యాసింజర్ వాహనాలలో వెళ్లాలి అప్పుడే సురక్షితం

**గూడ్స్ వాహనాలలో కూలీలను తీసుకువెళ్తే కఠిన చర్యలు తప్పవు**

**సిరిసిల్ల మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీధర్**

బలగం టీవీ,బోయినిపల్లి:

గూడ్స్ వాహనాలలో కూలీలను తీసుకువెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిరిసిల్ల మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీధర్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకట్రావుపల్లి వద్ద ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా గూడ్స్ వాహనాలలో కూలీలను తీసుకువెళ్తున్న మూడు వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీధర్ స్వయంగా పొలాల్లో నాట్లు వేస్తున్న కూలీల వద్దకు వెళ్లి, గూడ్స్ వాహనాలలో వెళ్ళవద్దని, వెళితే జరిగే నష్టాల గురించి వివరించి అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వంశీధర్ మాట్లాడుతూ: కూలీలను గూడ్స్ వాహనాలలో తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. కూలీలు కూడా గూడ్స్ వాహనాలు కాకుండా ప్యాసింజర్ వాహనాలలో వెళ్లాలని, అప్పుడే సురక్షితంగా గమ్యస్థానాలు చేరుకుంటారని తెలిపారు.



# రైతులపై ప్రేమ ఉంటే పదేళ్ల పాలనలో చూపాల్సింది



**– బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ ఫైర్**

**- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :

: బీఆర్ఎస్ నాయకులు రైతుల పేరుతో చేస్తున్న కార్యక్రమాలు రాజకీయ డ్రామాలేనని, పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోని వారు ఇప్పుడు రైతులపై ప్రేమ చూపించడం ప్రజలను మోసం చేసే ప్రయత్నమేనని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు అన్నారు .

గురువారం సిరిసిల్ల పట్టణం పెద్దూరు జీకే ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సూర దేవరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల పక్షాన అనేక సంక్షేమ నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడం, రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం, ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇటీవల నిర్వహించిన రక్తదాన కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ, రక్తదానం చేయడం మంచి విషయమే అయినప్పటికీ దాన్ని రాజకీయ ప్రచారానికి ఉపయోగించడం సమంజసం కాదన్నారు. పదేళ్ల పాలనలో రైతుల సమస్యలను పట్టించుకోని వారు ఇప్పుడు రైతుల కోసం మాట్లాడితే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణ కొనసాగుతోందని, విచారణ పూర్తయ్యే వరకు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రైతుల సంక్షేమం విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని, రైతుల ఖాతాల్లో ఆర్థిక సాయం జమ చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తోందని, తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ తిప్పికొడుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకునూరి బాలరాజు, బోప్ప దేవయ్య, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ కిరణ్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పోగుల దేవరాజు రెడ్డి, నాయకులు మంగ ప్రశాంతు,గంభీరావుపేట కిట్టయ్య ప్రశాంత్ తిరుపతి గౌడ్ పాల్గొన్నారు.




# హరీష్ రావు చేతుల మీదుగా 'సాగనంపకమ్మ' సాంగ్ ప్రోమో విడుదల..

**- తెలంగాణ జానపద సంస్కృతికి అద్దం పట్టే ప్రయత్నం...**

**- త్వరలో పూర్తి పాట విడుదలకు చిత్రబృందం సన్నాహాలు**

బలగం టీవీ, వేములవాడ :

తెలంగాణ జానపద సంగీతానికి కొత్త ఊపిరి పోసేలా రూపొందిన 'సాగనంపకమ్మ' సాంగ్ ప్రోమోను మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గురువారం తన నివాసంలో ఘనంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్రబృందానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఇలాంటి పాటలు ప్రేక్షకుల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు.

ఈ సాంగ్‌లో బన్నీ నాని, జోష్నా యాదవ్, ప్రవీణ్, అర్చన, లావణ్య ప్రధాన పాత్రల్లో నటించారు. ఐళ్ళ టైసన్ దర్శకత్వం వహించగా, సన్నీ బెథీ సినిమాటోగ్రఫీ అందించారు. ఎడిటింగ్‌ను అజయ్ రంగు నిర్వహించారు. రవీందర్ సాహిత్యం, బాణీలు సమకూర్చగా, అజయ్ మెంగాని ఆలపించారు. ఈ ప్రాజెక్టును కనకరాజు నిర్మించగా, పోస్టర్ డిజైన్‌ను లిఖిత్ గుప్తా రూపొందించారు. ప్రోమో విడుదల కార్యక్రమంలో చిత్రబృంద సభ్యులు పాల్గొని, పూర్తి పాటను త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. తెలంగాణ జానపద సోయగాలతో రూపొందిన ఈ సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.



# బాధిత కుటుంబానికి అండగా ప్రభుత్వం..

**సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ..**

**- రూ.60 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసిన రాష్ట్ర సహకార కో-ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి..**

బలగం టీవీ , రుద్రంగి:

రుద్రంగి మండలం ఉమ్మడి మానాల గ్రామానికి చెందిన గూగులోత్ ప్రమీలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.60 వేల ఆర్థిక సహాయ చెక్కును తెలంగాణ రాష్ట్ర సహకార కో-ఆపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి గురువారం అందజేశారు.

ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ, పేదలు, నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి గొప్ప భరోసాగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తోందని, ప్రజలు అవసరమైన సమయంలో ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్ర శంకర్, ఉప సర్పంచ్ దాసరి అశోక్,జిల్లా జిల్లా జనరల్ సెక్రెటరీ తుమ్ జలపతి,జిల్లా కార్యదర్శి సెక్రెటరీ జక్కు మోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల రవీందర్ రెడ్డి,జక్కు లింగారెడ్డి,అల్లూరి తిరుపతి,పందుగ గంగాధర్,తుమ్ రమేష్,కొండ రాజేందర్, తునికి రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి మానవతా చేయూతగా ఇటిసిఎ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

బలగం టీవీ, బోయినిపల్లి;

రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, దేశాయిపల్లి గ్రామానికి చెందిన కల్యాణం కొమురవ్వ కుటుంబానికి ఎమిరేట్స్ తెలంగాణ సాంస్కృతిక మరియు సంక్షేమ సంఘం (ఇ.టి.సి.ఎ) సభ్యులు, శ్రేయోభిలాషుల సహకారంతో రూ.1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు.కుటుంబ పోషణ కోసం గల్ఫ్‌కు వెళ్లిన భర్త కనకయ్యను కోల్పోయిన కొమురవ్వ, అప్పటి నుంచి తన నలుగురు పిల్లలను ఎన్నో కష్ట-నష్టాల మధ్య పెంచింది. ప్రస్తుతం ఆమె ఇద్దరు అంగవైకల్యం ఉన్న పిల్లలను చూసుకుంటూ, అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో జీవనం సాగిస్తోంది. వయస్సు పైబడటంతో ఉపాధికి వెళ్లే అవకాశం కూడా లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ETCA సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి అండగా నిలిచారు.

ఈ సందర్భంగా ఇ.టి.సి.ఎ సభ్యులు మరియు శ్రేయోభిలాషుల సహకారంతో సేకరించిన రూ.1,00,000 ఆర్థిక సహాయాన్ని కొమురవ్వ కుటుంబానికి అందజేశారు. కుటుంబం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల్లో ఈ సహాయం కొంత ఉపశమనాన్ని కలిగిస్తుందని, సమాజంలోని ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇ.టి.సి.ఎ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఇ.టి.సి.ఎ వ్యవస్థాపకులు కిరణ్ కుమార్ పీచర మాట్లాడుతూ: "మానవ సేవయే మాధవ సేవ" అనే స్ఫూర్తితో అవసరంలో ఉన్న కుటుంబాలకు చేయూత అందించడం ఇ.టి.సి.ఎ ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో కూడా సమాజ సేవా కార్యక్రమాలను ఇదే నిబద్ధతతో కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇ.టి.సి.ఎ మాజీ అధ్యక్షులు రాధారపు సత్యం, ఇండియా కోఆర్డినేటర్లు సురేందర్ రావు, పడాల లింగారెడ్డి, భాను తేజా రావు, దేశాయిపల్లి గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి-శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని కొమురవ్వ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా కొమురవ్వ కుటుంబ పెద్ద కుమారుడు సాయి మాట్లాడుతూ: తమ కుటుంబ కష్టాలను అర్థం చేసుకుని మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించిన ఇ.టి.సి.ఎ సభ్యులు, దాతలు, శ్రేయోభిలాషులు, అలాగే ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహాయం తమ కుటుంబానికి ఆర్థికంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని, తమలాంటి ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తున్న ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు.

# ఇంగ్లండ్ ను గెలిపించిన జో రూట్

**నాలుగు వికెట్ల తేడాతో భారత్‌పై విజయం.. 1-1తో సమమైన వన్డే సిరీస్**

బలగం టీవీ, హైదరాబాద్



జో రూట్ అజేయ 99 పరుగుల అద్భుత ఇన్నింగ్స్‌తో రాణించడంతో ఇంగ్లండ్ రెండో వన్డేలో భారత్‌పై నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. కార్డిఫ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 234 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన ఇంగ్లండ్, మూడు వన్డేల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. దీంతో సిరీస్ విజేతను నిర్ణయించే మూడో వన్డేపై ఉత్కంఠ నెలకొంది.

234 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్‌కు భారత పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా తొలి బంతికే వికెట్ తీసి శుభారంభం అందించాడు. ఇంగ్లండ్‌పై వన్డేలో తొలి బంతికే వికెట్ తీసిన తొలి భారత బౌలర్‌గా బుమ్రా రికార్డు సృష్టించాడు. అనంతరం ఇంగ్లండ్ 125 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే జో రూట్ (99 నాటౌట్) బాధ్యతాయుతంగా ఇన్నింగ్స్‌ను నడిపించగా, సామ్ కరన్, విల్ జాక్స్, గస్ అట్కిన్సన్ కీలక పరుగులు జోడించి జట్టుకు విజయాన్ని అందించారు.

అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన భారత్ 233 పరుగులకు ఆలౌటైంది. శ్రేయస్ అయ్యర్ 66, విరాట్ కోహ్లీ 65 పరుగులతో రాణించగా, చివర్లో బుమ్రా వేగంగా 20 పరుగులు చేసి స్కోరును గౌరవప్రద స్థాయికి చేర్చాడు. అయితే 30వ ఓవర్ తర్వాత భారత బ్యాటింగ్ కుప్పకూలింది. మధ్య ఓవర్లలో కేవలం 32 పరుగుల వ్యవధిలో ఐదు వికెట్లు కోల్పోవడంతో భారీ స్కోరు చేసే అవకాశాన్ని చేజార్చుకుంది.

ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్ తలో మూడు వికెట్లు తీసి భారత బ్యాటింగ్‌ను దెబ్బతీశారు. చివరి వన్డేలో విజయం సాధించిన జట్టే సిరీస్‌ను కైవసం చేసుకోనుంది.

# ఫిఫా ఫైనల్లోకి అర్జెంటీనా!



**హోరాహోరీ సెమీస్‌లో ఇంగ్లండ్‌పై 2-1తో విజయం.. వరుసగా రెండోసారి ఫైనల్‌కు మెస్సీ సేన.. 20న స్పెయిన్‌తో అమీతుమీ**

బలగం టీవీ, హైదరాబాద్

అద్భుతమైన ఆటతీరుతో అర్జెంటీనా ఫిఫా ప్రపంచకప్ 2026 ఫైనల్లోకి దూసుకెళ్లింది. ఇక్కడ గురువారం జరిగిన ఉత్కంఠభరిత రెండో సెమీఫైనల్ పోరులో అర్జెంటీనా 2-1 తేడాతో ఇంగ్లండ్‌పై చిరస్మరణీయ విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో ఈనెల 20న స్పెయిన్‌తో జరిగే ప్రతిష్టాత్మక ఫైనల్ సమరానికి మెస్సీ సేన సిద్ధమైంది. ఫిఫా వరల్డ్‌కప్‌లో అర్జెంటీనా వరుసగా ఫైనల్‌కు చేరడం ఇది రెండోసారి.

మెస్సీ వ్యూహం.. మార్టినెజ్ హెడర్ గోల్.. మ్యాచ్ ప్రారంభం నుండి ఇరు జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఫస్ట్ హాఫ్‌లో అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీని ఇంగ్లండ్ డిఫెండర్లు సమర్థవంతంగా అడ్డుకున్నారు. ఈ క్రమంలో మ్యాచ్ 55వ నిమిషంలో ఇంగ్లాండ్ ఆటగాడు ఆంథోనీ గోర్డాన్ అద్భుతమైన గోల్ చేసి తన జట్టుకు 1-0 ఆధిక్యాన్ని అందించాడు.

ఓటమి అంచుల్లో నిలిచిన దశ నుంచి అర్జెంటీనా ఊహించని రీతిలో పుంజుకుంది. మ్యాచ్ ముగియడానికి కేవలం ఐదు నిమిషాల సమయం ఉందనగా అర్జెంటీనా ఆట స్వరూపాన్నే మార్చేసింది. 85వ నిమిషంలో మిడ్‌ఫీల్డర్ ఎంజో ఫెర్నాండెజ్ డి-బాక్స్ వెలుపల నుండి లాంగ్ రేంజ్ షాట్‌తో బంతిని గోల్‌పోస్ట్‌లోకి పంపి స్కోరును 1-1తో సమం చేశాడు.

ఇక ఇంజ్యూరీ టైమ్‌లో (92వ నిమిషం) కెప్టెన్ మెస్సీ మ్యాజిక్ చేశాడు. మెస్సీ అందించిన క్లాసిక్ క్రాస్‌ను సబ్‌స్టిట్యూట్ ప్లేయర్ లౌటారో మార్టినెజ్ మెరుపు హెడర్ ద్వారా గోల్‌గా మలిచి అర్జెంటీనాకు 2-1తో తిరుగులేని విజయాన్ని అందించాడు. కాగా, ఈ మ్యాచ్‌లో ఓడిపోయిన ఇంగ్లండ్ జట్టు.. మూడో స్థానం కోసం ఈనెల 19న ఫ్రాన్స్‌తో తలపడనుంది.



# ద్రవిడ్ రికార్డును బద్దలు కొట్టిన కోహ్లీ

**ఇంగ్లండ్ గడ్డపై అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా చరిత్ర**

బలగం టీవీ, హైదరాబాద్

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. కార్డిఫ్ వేదికగా ఇంగ్లండ్‌తో జరిగిన రెండో వన్డేలో 65 పరుగులతో రాణించిన కోహ్లీ, ఇంగ్లండ్ గడ్డపై మూడు ఫార్మాట్లలో కలిపి అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో భారత దిగ్గజం రాహుల్ ద్రవిడ్ పేరిట ఉన్న రికార్డును అధిగమించాడు.

రెండో వన్డేలో 66 బంతుల్లో 65 పరుగులు చేసిన కోహ్లీకి ఇది వన్డే కెరీర్‌లో 78వ అర్ధశతకం. ఈ ఇన్నింగ్స్‌తో ఇంగ్లండ్‌లో 75 ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 2,646 పరుగులు పూర్తి చేశాడు. ఇప్పటివరకు ఈ రికార్డు రాహుల్ ద్రవిడ్ పేరిట ఉండేది. ద్రవిడ్ ఇంగ్లండ్‌లో 56 ఇన్నింగ్స్‌ల్లో 2,645 పరుగులు నమోదు చేశాడు.

ఇంగ్లండ్ గడ్డపై మూడు ఫార్మాట్లలో కలిపి 2,000కుపైగా పరుగులు చేసిన భారత బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లీతో పాటు రాహుల్ ద్రవిడ్, సచిన్ టెండూల్కర్, రోహిత్ శర్మ మాత్రమే ఉన్నారు. తాజాగా ద్రవిడ్‌ను అధిగమించిన కోహ్లీ ఈ జాబితాలో అగ్రస్థానాన్ని సొంతం చేసుకున్నాడు.

ఇంగ్లండ్‌తో రెండో వన్డేలో రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్‌తో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పిన కోహ్లీ, భారత జట్టు గౌరవప్రద స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. అతని ఈ రికార్డు భారత క్రికెట్‌లో మరో మైలురాయిగా నిలిచింది.



# కన్న తండ్రి దూరమై.. ఇద్దరు పిల్లలు వికలాంగులై.. ఒక తల్లి సాగిస్తున్న అగమ్యగోచర జీవన పోరాటం!



**కొమురవ్వ కుటుంబానికి మానవతా హృదయంతో అండగా నిలుద్దాం..**

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:

రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలం, దేశాయిపల్లి గ్రామానికి చెందిన కల్యాణం కనకయ్య కుటుంబ పరిస్థితి చూస్తే ఎవరికైనా కన్నీళ్లు ఆగవు. 2003లో కుటుంబ పోషణ కోసం దుబాయ్ వెళ్లిన కనకయ్య, 2007లో ఒమాన్ బోర్డర్ సమీపంలో మరణించాడు. కనీసం ఆయన భౌతికకాయాన్ని తెచ్చుకోవడానికి కూడా లక్ష రూపాయలు లేని పేదరికం ఆ కుటుంబానిది. అప్పటికే నలుగురు పిల్లలు.. చిన్న కుమారుడు ఇంకా తల్లి కడుపులోనే ఉన్నాడు. ఆ దుర్భర పరిస్థితుల్లో భర్త చివరి చూపుకు కూడా నోచుకోలేక, అక్కడే దహన సంస్కారాలు చేయాల్సి వచ్చింది.

**ఒకే ఇంట్లో ఇద్దరు మానసిక వికలాంగులు..**

కొమురవ్వ వ్యవసాయ కూలి పనులు చేస్తూ పిల్లలను పెంచింది. కానీ విధి ఆమెను మరోలా దెబ్బతీసింది. ఆమె నలుగురు సంతానంలో ఒక కుమారుడు (వేణు), ఒక కుమార్తె (సాగరిక) మానసిక వికలాంగులు. నడవలేని, కనీసం తమ పనులు తాము చేసుకోలేని అచేతన స్థితిలో ఉన్నారు. వయసు పైబడుతున్న కొద్దీ కొమురవ్వ ఇప్పుడు మునుపటిలా కూలి పనులకు వెళ్లలేకపోతోంది. చంటి పిల్లల కంటే ఎక్కువగా చూసుకోవాల్సిన ఇద్దరు వికలాంగ బిడ్డలను వదిలి ఆమె ఎక్కడికీ వెళ్లలేని పరిస్థితి.

**కొడుకు పెళ్లి కోసం కన్నతల్లి త్యాగం..**

పెద్ద కుమారుడు సాయి చదువుకుని ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాడు. కానీ పరిస్థితి అనుకూలించక సంవత్సరంన్నర క్రితం కులవృత్తి అయిన క్షౌర వృత్తినే నమ్ముకున్నాడు. ఒక కుమార్తెకు అప్పులు చేసి పెళ్లి చేశారు. అయితే, ఇంట్లో ఇద్దరు వికలాంగ పిల్లలు ఉంటే ఎవరూ పిల్లను ఇవ్వనని షరతు పెట్టడంతో.. కొడుకు జీవితం బాగుండాలని కొమురవ్వే చొరవ తీసుకుని, అతనికి వివాహం చేసి వేరే ఊరిలో కాపురం పెట్టించింది. ప్రస్తుతం అతను సిద్దిపేటలోని ఒక సెలూన్‌లో పనిచేస్తున్నాడు. అక్కడ వచ్చే చాలీచాలని ఆదాయంతో అటు తన సంసారాన్ని ఈదుతూ, ఇటు తల్లికి, తోబుట్టువులకు అండగా నిలవడానికి సతమతమవుతున్నాడు.

**స్వగ్రామంలో షాప్ పెట్టుకోలేని దుస్థితి..**

పెద్ద కుమారుడు సాయిని తన స్వమండలంలోనే ఒక సెలూన్ షాప్ పెట్టిస్తే తల్లికి, తోబుట్టువులకు ఆసరాగా ఉంటాడని భావించి అతనితో మాట్లాడగా ఒక చేదు నిజం తెలిసింది. వారి తండ్రి చిన్నప్పుడు విలాసాగర్ అనే ఊరి నుండి దేశాయిపల్లికి వలస వచ్చారు. అక్కడ ఆనాడు వీరికి సుంకరితనం (గ్రామ సేవ) ఉండేది తప్ప క్షౌర వృత్తి లేదు. అందువల్ల గ్రామీణ ప్రాంతాల్లో వేరే ఊరి వారిని షాప్ పెట్టనివ్వరు. మున్సిపాలిటీ లేదా పట్టణాల్లో పెట్టుకోవచ్చు కానీ, అందుకు తగినంత ఆర్థిక స్తోమత ఆ కుటుంబానికి లేదు. అందుకే పరాయి ఊరిలో జీతానికి పని చేస్తున్నాడు.

**కదిలిన కలెక్టర్ హృదయం..**

ఇటీవలే ఈ దీనస్థితిలో ఉన్న తల్లి కొమురవ్వ తన ఇద్దరు వికలాంగ పిల్లలను ఆటోలో వేసుకుని రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌ను ఆశ్రయించింది. వారి పరిస్థితిని చూసి చలించిపోయిన కలెక్టర్ తక్షణ సహాయంగా రూ. 50,000 ఆర్థిక సహాయం అందించారు.

**మన వంతుగా సాయం చేద్దాం - మానవ సేవయే మాధవ సేవ!**

ఈ కథనాన్ని సామాజిక మాధ్యమాల్లో చూసి, స్థానిక స్నేహితుల ద్వారా పూర్తి వివరాలు తెలుసుకుని ఆ కుటుంబ పెద్ద కుమారుడితో మాట్లాడటం జరిగింది. నాయకులు ఎంతోమంది వచ్చి చూసి మాటలు ఇచ్చి వెళ్లారే తప్ప ఆ కుటుంబానికి శాశ్వత పరిష్కారం దొరకలేదు.

# టీ20ల్లో 1000 సిక్సర్ల క్లబ్‌లో పొలార్డ్

**అరుదైన ఘనత అందుకున్న రెండో బ్యాటర్.. ఎంఐ న్యూయార్క్‌కు ఓటమి**

బలగం టీవీ, హైదరాబాద్



వెస్టిండీస్ స్టార్ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్ టీ20 క్రికెట్‌లో అరుదైన ఘనత సాధించాడు. టీ20 కెరీర్‌లో 1000 సిక్సర్ల మైలురాయిని అందుకొని ప్రపంచంలో ఈ ఘనత సాధించిన రెండో బ్యాటర్‌గా చరిత్ర సృష్టించాడు. అమెరికా వేదికగా జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ) టోర్నీలో ఈ ఘనతను అందుకున్నాడు.

వాషింగ్టన్ ఫ్రీడమ్‌తో జరిగిన ఎలిమినేటర్-1 మ్యాచ్‌లో ముంబై న్యూయార్క్‌కు సారథ్యం వహించిన పొలార్డ్.. మ్యాచ్‌కు ముందు 1000 సిక్సుల మైలురాయికి ఏడు సిక్సర్ల దూరంలో ఉండగా, 25 బంతుల్లో 64 పరుగులు చేసి అందులో ఎనిమిది భారీ సిక్సర్లు బాదడంతో ఈ అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ప్రస్తుతం 39 ఏళ్ల వయసులో ఈ ఫీట్ సాధించడం విశేషం.

టీ20ల్లో అత్యధిక సిక్సర్ల రికార్డు వెస్టిండీస్ విధ్వంసక బ్యాటర్ క్రిస్ గేల్ పేరిట ఉంది. గేల్ 463 మ్యాచ్‌ల్లో 1056 సిక్సర్లు బాదగా, పొలార్డ్ 745 మ్యాచ్‌ల్లో 1000 సిక్సర్ల మార్క్‌ను చేరుకున్నాడు. గేల్ రికార్డును అధిగమించాలంటే పొలార్డ్‌కు ఇంకా 56 సిక్సర్లు అవసరం. ఈ జాబితాలో మరో వెస్టిండీస్ స్టార్ ఆండ్రీ రస్సెల్ 792 సిక్సర్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.

అయితే పొలార్డ్ మెరుపు ఇన్నింగ్స్ జట్టుకు విజయాన్ని అందించలేకపోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై న్యూయార్క్ 20 ఓవర్లలో 267 పరుగుల భారీ స్కోరు చేసింది. నికోలస్ పూరన్ 33 బంతుల్లో 106 పరుగులతో శతకం బాదగా, పొలార్డ్ 64 పరుగులతో రాణించాడు.

భారీ లక్ష్యాన్ని ఛేదించిన వాషింగ్టన్ ఫ్రీడమ్ 18.4 ఓవర్లలోనే 270 పరుగులు చేసి ఆరు వికెట్ల తేడాతో సంచలన విజయం సాధించింది. కెప్టెన్ స్టీవ్ స్మిత్ (110 నాటౌట్), ఆండ్రీస్ గౌస్ (132) శతకాలతో చెలరేగి టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యధిక లక్ష్య ఛేదన రికార్డును నమోదు చేశారు.



# టీ20 చరిత్రలోనే అతిపెద్ద లక్ష్య ఛేదన

**267 పరుగుల టార్గెట్‌ను ఛేదించిన వాషింగ్టన్ ఫ్రీడమ్.. పూరన్ సెంచరీ వృథా**

బలగం టీవీ, హైదరాబాద్

మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ) 2026 ఎలిమినేటర్ మ్యాచ్‌లో టీ20 క్రికెట్ చరిత్రలోనే అతిపెద్ద లక్ష్య ఛేదన నమోదైంది. ఎంఐ న్యూయార్క్ నిర్దేశించిన 267 పరుగుల భారీ లక్ష్యాన్ని వాషింగ్టన్ ఫ్రీడమ్ కేవలం 18.4 ఓవర్లలోనే నాలుగు వికెట్లు మాత్రమే కోల్పోయి ఛేదించి చరిత్ర సృష్టించింది. ఈ విజయంతో వాషింగ్టన్ ఫ్రీడమ్ క్వాలిఫయర్‌కు చేరుకోగా, ఎంఐ న్యూయార్క్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.

ఆక్లాండ్ కొలీజియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ న్యూయార్క్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 266 పరుగుల భారీ స్కోరు చేసింది. ఆరంభంలోనే మోనాంక్ పటేల్ వికెట్ కోల్పోయినా, కెప్టెన్ నికోలస్ పూరన్, క్వింటన్ డి కాక్ కలిసి రెండో వికెట్‌కు 118 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. డి కాక్ 51 పరుగులు చేయగా, నికోలస్ పూరన్ కేవలం 33 బంతుల్లో 106 పరుగులతో విధ్వంసక సెంచరీ నమోదు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 13 సిక్సర్లు ఉన్నాయి. కీరన్ పొలార్డ్ 25 బంతుల్లో 64 పరుగులు (8 సిక్సర్లు), ట్రెంట్ బౌల్ట్ 22 పరుగులతో రాణించారు.

వాషింగ్టన్ ఫ్రీడమ్ బౌలర్లలో రచిన్ రవీంద్ర నాలుగు వికెట్లు తీసి ఆకట్టుకోగా, బెన్ ద్వార్షుయిస్ రెండు వికెట్లు పడగొట్టాడు.భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన వాషింగ్టన్ ఫ్రీడమ్ ఏమాత్రం ఒత్తిడికి గురికాకుండా దూకుడుగా ఆడింది. ఓపెనర్ ఆండ్రీస్ గౌస్ 132 పరుగులతో చెలరేగగా, కెప్టెన్ స్టీవ్ స్మిత్ 110 పరుగులతో అజేయంగా నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఈ ఇద్దరి శతకాలతో వాషింగ్టన్ ఫ్రీడమ్ 18.4 ఓవర్లలోనే 270 పరుగులు చేసి టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యధిక లక్ష్య ఛేదన రికార్డును నెలకొల్పింది. ఈ మ్యాచ్‌లో నికోలస్ పూరన్, కీరన్ పొలార్డ్ అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడినా, వాషింగ్టన్ ఫ్రీడమ్ బ్యాటర్ల ధాటికి అవి వృథాగా మారాయి.




# అర్జెంటీనా ఆటగాళ్ల వివాదాస్పద బ్యానర్ కలకలం!

**ఇంగ్లండ్‌పై గెలుపు అనంతరం మైదానంలో ఫాక్‌ల్యాండ్స్ పోస్టర్ ప్రదర్శన.. దర్యాప్తుకు సిద్ధమవుతున్న ఫిఫా.. కఠిన చర్యలు తీసుకునే అవకాశం!**

బలగం టీవీ, హైదరాబాద్

ఫిఫా వరల్డ్‌కప్‌లో అర్జెంటీనా ఫుట్‌బాల్ ఆటగాళ్ల ప్రవర్తన తీవ్ర వివాదానికి దారితీసింది. ఇంగ్లండ్‌తో జరిగిన ఉత్కంఠభరిత సెమీఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన అనంతరం, అర్జెంటీనా ఆటగాళ్లు మైదానంలో జరిపిన సంబరాల్లో వివాదాస్పద బ్యానర్‌ను ప్రదర్శించారు. రాజకీయ అంశాలకు సంబంధించిన 'ఫాక్‌ల్యాండ్స్' బ్యానర్‌ను ఆటగాళ్లు పట్టుకోవడంతో మైదానంలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. ఈ ఉల్లంఘనపై అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య (ఫిఫా) దర్యాప్తు జరిపి, అర్జెంటీనా జట్టుపై కఠిన చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

బ్యానర్‌పై ఏముంది?.. వివాదమేంటి?.. అర్జెంటీనా ఆటగాళ్లు మైదానంలో ప్రదర్శించిన బ్యానర్‌పై స్పానిష్ భాషలో "లాస్ మాల్వినాస్ సన్ అర్జెంటీనాస్" (ఫాక్‌ల్యాండ్స్ దీవులు అర్జెంటీనాకే చెందుతాయి) అని రాసి ఉంది. దక్షిణ అట్లాంటిక్ సముద్రంలో ఉన్న ఈ ఫాక్‌ల్యాండ్స్ దీవులు ప్రస్తుతం బ్రిటన్ (ఇంగ్లండ్) ఆధీనంలో ఉన్నాయి. అయితే, ఈ దీవులు తమవేనంటూ దశాబ్దాలుగా అర్జెంటీనా వాదిస్తోంది. ఈ విషయమై 1982లో ఇరు దేశాల మధ్య భీకర యుద్ధం కూడా జరిగింది. ఈ సైనిక పోరులో ఇరువైపులా వందలాది మంది సైనికులు, ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.

సరిగ్గా ఇంగ్లండ్ జట్టుపై విజయం సాధించిన తర్వాతే అర్జెంటీనా ఆటగాళ్లు ఈ సున్నితమైన రాజకీయ అంశాన్ని తెరపైకి తెచ్చి బ్యానర్లు ప్రదర్శించడం తీవ్ర దుమారం రేపుతోంది. క్రీడల్లో ఎలాంటి రాజకీయ ప్రచారాలు, సంకేతాలు ఇవ్వకూడదనే క్రీడా నియమావళిని అర్జెంటీనా ఆటగాళ్లు స్పష్టంగా ఉల్లంఘించారని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

గతంలోనూ భారీ జరిమానా! అర్జెంటీనా జట్టు ఇలాంటి వివాదానికి తెరతీయడం ఇదే మొదటిసారి కాదు. గతంలో 2014 ప్రపంచకప్ సమయంలోనూ అర్జెంటీనా ప్లేయర్లు ఇదే తరహాలో వివాదాస్పద బ్యానర్‌ను ప్రదర్శించారు. అప్పట్లో నిబంధనలను అతిక్రమించినందుకు గాను ఫిఫా ఆ జట్టుపై 20 వేల పౌండ్ల భారీ జరిమానా విధించింది. తాజాగా పునరావృతమైన ఈ ఘటనను ఫిఫా అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఆటగాళ్ల క్రమశిక్షణా రాహిత్యంపై సమగ్ర దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకుంటామని ఫిఫా వర్గాలు వెల్లడించాయి.

**సెమీస్ అనంతరం మైదానంలో ఉద్రిక్తత**

, మ్యాచ్ అనంతరం మైదానంలో ఇరు జట్ల ఆటగాళ్ల మధ్య వాగ్వాదాలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా ఇంగ్లండ్ స్టార్ మిడ్‌ఫీల్డర్ జూడ్ బెల్లింగ్‌హామ్ అర్జెంటీనా ప్రత్యామ్నాయ ఆటగాడు వాలెంటినో బార్కో తల వెనుక భాగంలో కొట్టినట్లు వీడియోల్లో కనిపించింది. అనంతరం ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకోగా, తోటి ఆటగాళ్లు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటన మ్యాచ్ అధికారుల దృష్టికి రాకపోవడంతో మైదానంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అయితే వీడియోలు వైరల్ కావడంతో ఫిఫా క్రమశిక్షణా చర్యలపై సమీక్ష చేపట్టే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఫిఫా ఈ ఘటనను తీవ్రంగా పరిగణిస్తే బెల్లింగ్‌హామ్‌కు జరిమానా లేదా ఒక మ్యాచ్ నిషేధం విధించే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితి ఏర్పడితే శనివారం ఫ్రాన్స్‌తో జరిగే మూడో స్థానం పోరుకు అతడు దూరమయ్యే అవకాశముంది. అయితే ఈ అంశంపై ఫిఫా నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు.